WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూలై 28, 2024 | సంపుటి - 20 | సంచిక 318 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# 25 ఏళ్లలో వికసిత్ భారత్

## ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ

## రాష్ట్రాల సహకారంతోనే సాధ్యం

- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
- పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు..మమత వాకౌట్
- వివరాలు వెల్లడించిన సిఇఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం

దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని, నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.



**న్యూఢిల్లీ,జూలై27(నినాదం):**

వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడిరచారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం.

తరువాయి2లో..

## కాశ్మీర్లో మరో ఘోర ప్రమాదం

అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం

8మంది ప్రయాణికుల దుర్మరణం

▸▸2లో..



## ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

- ఈ నాలుగేళ్లలో మెట్రోను పూర్తి చేసే బాధ్యత మాదే
- అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా
- డిప్యూటి సిఎంను చేస్తానంటూ..రేవంత్ ఆసక్తికర ప్రకటన
- ఎంఐఎంలో సంతోషంగా ఉన్ననంటూ అక్బర్ సమాధానం

తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. శనివారం నాడు అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. ముఖ్యమంత్రి రేవంత్ ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు.. అది కూడా డిప్యూటీ సీఎం పదవితోపాటు.. ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు.

▸▸4లో..

## కెసిఆర్ పాలన.. అవినీతికి పరాకాష్ట

### గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం

### పదేళ్లలలో దోపిడీ చేయని రంగం లేదు

- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్దాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం

పదేళ్లలో బీఆర్‌ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో సీఎం రేవంత్ మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.



**హైదరాబాద్,జూలై27(నినాదం):**


అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్‌ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు.

02

గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారని ఫైర్ అయ్యారు.

### ఓఆర్‌ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. .

అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



## బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ



- హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
- అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
- బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం
- కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం

### హరీష్ రావుకు డిప్యూటి సిఎం భట్టి గట్టిగా కౌంటర్

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్ ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. హరీష్ రావు లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు.

వివరాలు 4లో..

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

### ఏదైనా జరిగితే వారిదే బాధ్యత

### బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్,జూలై27(నినాదం):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై గత కొన్నిరోజులుగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లి అక్కడ వరుస సమీక్షలు, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఎండగట్టారు.



## నేడే లాల్ దర్జా మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్, నినాదం:**


భాగ్యనగరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు.

## తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం

### బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

- వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు
- ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్
- నీతి ఆయోగ్ భేటీకి వెళ్లక పోవడం రేవంత్ తప్పు

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసిందని కేంద్రమంత్రి బండి సంజయ్ వివరించారు.**

**కరీంనగర్,జూలై27(నినాదం):**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు.

02



## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

### రెండో ప్రమాద హెచ్చరిక జారీ

**భద్రాచలం,జూలై27(నినాదం):**

భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగుకు చేరుకుంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.

02

# కెసీఆర్ పాలన.. అవినీతికి పరాకాష్ట



**మొదటిపేజీ తరువాయి**

ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు.

తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్‌కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , మీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

## పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం

హైదరాబాద్ :

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఒట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుంది బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్సీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

హైదరాబాద్ :

తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శిలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు.

# తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం



**మొదటిపేజీ తరువాయి**

20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్తాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడుస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ పై

కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు. కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. టెంపుల్ ముందు బోర్డు కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా కేటీఆర్ అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటించలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమానించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపాడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మోహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరు కావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడిరచారు.. కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహాకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిరదని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పది లక్షల నిధులను కేటాయించిందని వెల్లడిరచారు. గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కోట్లాటలా అని ప్రశ్నించారు. కేసీఆర్ పంధాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.

# వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్

అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ `2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వక పోవడం అవమానకరం' అని



సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు. ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

భద్రాచలం నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రమాద స్థాయిలో వరద ప్రవాహం ఉండడంతో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ప్రకటించారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే సూచించారు. లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. కాగా, గోదవారి ఉధృతితో దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం 25 అడుగులు దాటింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీ శివారులో ఇండ్లలోకి వరద నీరు చేరింది.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు



కమిషన్ల కోసమే ప్రాజెక్ట్‌లు కట్టారని, ఇది పూర్తి చేయడానికి రూ.1.47 లక్షల కోట్లు అవసరమని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సందర్శించారు. అనంతరం హైదరాబాద్ వచ్చిన తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వారే ఏమైనా చేశారేమోననే అనుమానం ఉందని అన్నారు. మేడిగడ్డ 28 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిరదని తెలిపారు. ఏ వరద లేనప్పుడు ప్రాజెక్టు ఎలా కుంగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టును దెబ్బతీశారని తనకు ఎప్పటినుంచో అనుమానం ఉందని స్పష్టంచేశారు. రేపు ప్రాజెక్టుకు ఏదైనా జరగకూడనిది జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. కాళేశ్వరాన్ని ఏదైనా చేస్తారనే అనుమానం కూడా ఉందని తెలిపారు. లక్ష కోట్లతో కాళేశ్వరం అని తమను బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. మరి లక్షన్నర కోట్లతో మూసి కడితే ఎవరికి లాభమని నిలదీశారు. మెట్రో అలైన్‌మెంట్‌ను ఎంఐఎం పార్టీ వ్యతిరేకించిందని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి ప్రాజెక్ట్ ఎల్ అండ్ టీ లాంటి సంస్థను జైల్‌లో పెడతామంటే ఏ సంస్థ అయినా రాష్ట్రానికి వస్తుందా అని ప్రశ్నించారు. ఎల్ అండ్ టీ లాంటి సంస్థపై రేవంత్ మాట్లాడి పెట్టుబడి దారులకు చాలా తప్పుడు సంకేతాలు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తాము అవుటర్ లీజ్ ఇచ్చామని చెప్పారు. రూ. 7400 కోట్లు కట్టి వాపస్ తీసుకుంటే తాము వద్దు అంటున్నామా? అని అడిగారు. కేన్సర్, ఎయిడ్స్ రోగితో రాష్ట్రాన్ని పోల్చుతారా? సీఎం రేవంత్‌రెడ్డికు ఇదేం బుద్ధి హీనత అని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి షాడో కేబినెట్ ఉందని ఆరోపించారు. ఫయుమ్ ఖురేషి, అజిత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, ఉదయ్ సింహాతో షాడో కేబినెట్ నడుస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. ఫయుమ్ ఖురేషి సెటిల్ మెంట్‌లు చేస్తున్నారని విమర్శించారు. ధరణిలో మార్పులు రాగానే సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కొండల్ రెడ్డి , తిరుపతి రెడ్డి ఆగడాలు మొదలవుతాయని ఆరోపించారు. భూమాత భూ మేతగా మారుతుందని ఎద్దేవా చేశారు. ధరణి భూమాతగా మారగానే రేవంత్ సోదరుల ఆగడాలు మొదలవుతాయని అన్నారు. ఎవరేం చేస్తున్నారో అన్ని వివరాలు తమకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## నేడే లాల్ దర్జా మహంకాళి బోనాలు

తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడిరచారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు. ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది. చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు. చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు. మొగల్‌పురా, మీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను మీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

## కాశ్మీర్లో మరో ఘోర ప్రమాదం

శ్రీనగర్:

జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడిరచారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు జులై 13న దొడ జిల్లాలో ప్రమాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# సమస్యల వలయంలో మారుతీ నగర్

- ఓవైపు పురుగులు మరోవైపు అద్వాన్నంగా రోడ్లు
- రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపిన కాలనీవాసులు




**జమ్మికుంట, జూలై 27 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో గల మారుతి నగర్ కు వెళ్లే దారి బురదమయం కావడంతో కాలనీకి వెళ్లాలనుకునే వాహనదారులకు పాదచారులకు నరకయాతన కనబడుతుంది. నిరంతరం ఈ దారి గుండా లారీలు వెళ్లడం ద్వారా రోడ్డు మొత్తం బురదతో చెరువును తలపిస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే ఈ రోడ్డు చీకటి పడితే ఈ రోడ్డు నడవాలంటే ప్రజలు భయంతో వణికిపోతున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారి మొత్తం బురదమయం కావడంతో దానికి తోడు నిరంతరాయంగా లారీలు నడవడం ద్వారా రహదారి మొత్తం అధ్వానంగా తయారైందని ఇప్పటివరకు ఏ ప్రజా ప్రతినిధి కూడా ఈ దారి గురించి పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు రహదారి పరిస్థితి ఇలా ఉంటే పక్కనే ఉన్న గోదాముల నుండి లక్క పురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని తినే అన్నంలో కూడా పురుగులు కనబడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జనవాసాల మధ్య బియ్యం గోదాములు ఉండడం ఇబ్బంది కరంగా ఉందని అయినా గోదాం అధికారులు ఎప్పటికప్పుడు పురుగులు రాకుండా మందులు వాడాల్సి ఉండగా అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పురుగులతో నాన రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక కౌన్సిలర్ ఈ విషయంపై స్పందించి వెంటనే రోడ్డును మరమ్మతులు చేయించాలని వారు కోరుకుంటున్నారు.

# చదువుకోవాలని ఉందా?

**వెంటనే హాస్టల్‌లో చేర్పించి చదివిస్తానని కేంద్ర మంత్రి సంజయ్ హామీ...**



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం చొప్పదండి నియో జకవర్గంలోని చర్లపల్లిలో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించి తిరిగి వెళుతుండగా, ఈ గ్రామశివారులో పొలం పనుల్లో నిమగ్నమైన రైతు కూలీలు జోరు వానలోనే రోడ్డుపైనే భోజనాలను చేయడాన్ని గమనించి తన వాహనాన్ని ఆపారు. వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ కూలీల గుంపులో మైనర్ బాలికను చూసి ఏం తల్లి పనికి వెళుతున్నవ్. చదువు ఇష్టం లేదా అని ప్రశ్నించడంతోపాటు కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. తనపేరు బోళ్ల అక్షయ్య అని, టెన్త్ క్లాస్ పాసైనప్పటికీ ఆర్థిక పరిస్థితి బాగోలేక కూలీ పనులకు వెళుతున్నానని బదులిచ్చారు. తనకు చదువుకోవాలని ఉందని చెప్పడంతో వెంటనే అక్కడున్న పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి పిలిచి బాలిక వివరాలు తీసుకుని వెంటనే కాలేజీలో చదివించడంతోపాటు ఆసక్తి ఉంటే హాస్టల్ లో చేర్పించాలని చెప్పారు. ఈసందర్భంగా అక్షయ్య బండి సంజయ్‌కు థ్యాంక్స్ చెప్పారు.

## యువత మాదకద్రవ్యాలకు
# దూరంగా ఉండాలి

**డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ సిఐ.**




**జమ్మికుంట, జూలై 27 (నినాదం న్యూస్) :** విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌కు అలవాటు పడితే ఎదురయ్యే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవి లత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, విద్యార్థులు యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థులకు సూచించారు. మీరు మీ తల్లి దండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి మీ జీవితాన్ని వక్రమార్గంలో కాకుండా సక్రమార్గంలో పయ నిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె వారికి తెలిపారు. విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గంజాయి గుడుంబా సిగరెట్ లాంటి వ్యసనాలకు బానిసలు కాకూడదని వాటిని దూరంగా పెట్టి చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును ఏర్పరచు కోవాలని వారికి సూచించారు. మీపై ఆశలు పెట్టుకున్న మీ కుటుంబానికి మీరు అండగా నిలబడాలని మీరు ఉన్నత స్థాయికి చేరుకొని మిమ్మల్ని కనిపించిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఎం సౌమ్య సిబ్బందితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖని నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు




- చిన్నారులే బోనమెత్తిన వైనం
- చిన్నారుల కేరింతలతో దద్దరిల్లిన బోనాల జాతర
- ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి

**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** బోనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బోనలు ఒక హిందూ పండుగ, ఇక్కడ మహాకాళి దేవిని పూజిస్తారనీ, ఇది వార్షిక నగరమైన హైదరాబాద్, సికింద్రాబాద్, ˇదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో జరుపుకుంటారనీ, బోనాలు సాధారణంగా జూలై , ఆగస్టులో వచ్చే ఆశాడ మాసం సందర్భంగా జరుపుకుంటారు అని అన్నారు. పండుగ మొదటి, చివరి రోజులలో యల్లమ్మ దేవత కోసం ప్రత్యేక పూజలు చేస్తారనీ, ఈ పండుగ ప్రతిజ్ఞ నెరవేర్చిన తరువాత దేవతకు కృతజ్ఞతలు తెలుపుతారని, బోనమ్ అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది మాతృదేవికి నైవేద్యం. ఇంట్లో ఉన్న ప్రజలు పాలు, బెల్లంతో పాటు నూనె మట్టి లేదా ఇత్తడి కుండలో వండుతారు, వీటిని వేప ఆకులు, పసుపు, వెర్మిలియన్లతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తమ తలపై మోసుకెళ్ళి, దేవాలయాల వద్ద ఉన్న మాతృదేవికి గాజులు, చీరలతో సహా బోనం సమర్పణ చేస్తారు అని అన్నారు. బోనాలులో మైసమ్మ, పోచమ్మ, యెల్లమ్మ, డోక్కలమ్మ, పెదమ్మ, పోలరమ్మ, అంకలమ్మ, మరేమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో కాళీని ఆరాధించడం జరుగుతుంది అని అన్నారు. ఏజిఎం చైతన్య రావు మాట్లాడుతూ బోనాల కోసం కొత్త కుండలను మాత్రమే వాడుతారు. శుచిగా, పవిత్రంగా అన్నం వండి, ఘటంలో అంటే కుండలో ఉంచి, ఆ ఘటానికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, వేపాకులతో అలంకరి స్తారు. ఆ ఘటంపైన ప్రమిద వెలి గించి, వినయంగా తలపై మోసుకుం టూ ఆడపడుచులు అమ్మవారికి తీసుకువస్తుంటే ఆ శోభ వర్ణనాతీతం. పట్టుబట్టలు, పూలు, నగలు, మోహం పై వేల్లివిరిసే సంతోషతరంగాలు ఈ శోభను మరింత పరివృద్ధం చేస్తాయి. మంగళ వాయిద్యాలు, డప్పుల సంగీ తం మధ్య మహిళలు ఊరేగింపుగా వెల్లీ, అమ్మకు ఈ ఘటాలను సమర్పిస్తారు. ఇలా బోనం తలకెత్తుకున్న మహిళలను అమ్మశక్తికి ప్రతీకగా భావించి, భక్తులు వారి కాళ్లపై నీరు పోస్తుంటారు అని అన్నారు. నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ ఏ.రజిని మాట్లాడుతూ ఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ. భోజనం ప్రకృతి. బోనం వికృతి.బోనం అంటే భోజనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగించి జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జిఎం గోపాల్ రెడ్డి తో పాటుగా ఏజిఎం చైతన్య రావు, ప్రిన్సిపల్ ఏ. రజిని, ఏవో శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ లు సౌభాగ్య, రమాదేవి తో పాటుగా పాఠశాల అధ్యాపక బృందం, పోషకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చదువుపాటు సంస్కృతిక కార్యక్రమాలుపై
# దృష్టి సాధించాలి: డాక్టర్ నరేందర్ రెడ్డి



**అల్వాల్, జులై,27 (నినాదం న్యూస్):** విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని వాటిపట్ల ఆసక్తి కనపర్చే విధంగా ప్రోత్సాహం అందించాలని తధార అందులో పట్టు సాధిస్తారని ఆల్ఫోర్ట్స్ అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రైవేట్ వేడుకలో ఆల్ఫోర్ట్స్ పేరుతో కళాశాల వార్షిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమాలకు పూలమాల వేసి విద్యార్థ ఆనందోత్సవాలు మధ్య ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కలల గొప్పతనాన్ని విశ్లేషించి చెప్పాలని వారికి కళల పట్ల అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుపాటు సంస్కృతిక కార్యక్రమాలు పట్ల దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళ నైపుణ్య కార్యక్రమాలు దశల వారీగా నిర్వహిస్తున్నామని మన్నారు. విద్యార్థులకు వారాంతం వినోద కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామని మన్నారు. ఆ ఫోర్స్ తెలంగాణ విద్యా రంగానికి తలమణిక్యమని చెప్పడంతో ఎటువంటి సందేహం తెలుపుతూ మన విద్యా విధానం చాలా మార్గదర్శ మని అభినందనీయమని కొనియాడాడు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ విద్యాభివృద్ధికి పర్యాయపద ముగా మారారని అభి వర్ణించారు. ఇటీవల నిర్వహించిన పలు పరీక్షలలో అద్భుత ప్రదర్శన పరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఆల్ పోస్ట్ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు వేయాలని కోరారు. వేడుకలు భాగంగా విద్యార్థుల విద్యార్థులు ప్రదర్శించినటువంటి గువ్వా గోరింక. మనసా తెలుసా. బుల్లెట్ బండి. ఐ ఆమ్ పర్ఫెక్ట్. మిస్టర్ పర్ఫెక్ట్. సాహెూ. పలు నృత్యాలు చూపరులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు: డిప్యూటి మేయర్



**హైదరాబాద్, జులై,27 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టీటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, బోనాల జాతర తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రజల్ని చల్లగా చూడాలని, చల్లని దీవెనలు అందించాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండేలా అమ్మవారి ఆశీస్సులుండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్టు డిప్యూటీ మేయర్ దంపతులు తెలిపారు.

# క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



**చింతపల్లి ,జూలై 27(నినాదం న్యూస్):** మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంసిసి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి శనివారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో వందల సంఖ్యలో యువకులు క్రీడా ప్రాంగణం లేక క్రీడలకు దూరమై మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో క్రీడ ప్రాంగణం ఉన్నట్లయితే క్రికెట్, వాలీబాల్, కోకో, ఆటలతో పాటు పోలీస్, ఆర్మీలలో చేరడానికి రన్నింగ్ ప్రాక్టీస్ చేసుకునే విధంగా అవసంˇమవుతుందని తెలిపారు. కలెక్టరు నారయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం కోసం స్థానిక రెవెన్యూ అధికారులతో సర్వే జరిపించి ,క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ యూత్ సభ్యులు మోర వెంకటరమణ, గోవిందు ప్రసాద్, గోవిందు శివ, గజ్జ అభినవ్, ఎండి ఫయాజ్, పాల్వాయి కార్తీక్, ఎల్లంకి రాజు, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు

**ఉద్యానవన శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి, జులై27( నినాదం న్యూస్):** జిల్లాలో ఈ ఏడాది 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఉద్యానవన శాఖ పై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు 1500 ఎకరాల పరిధిలోఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. 200 ఎకరాల్లో ప్లాంటేషన్ జరిగిందన్నారు. ముందుకు వచ్చిన రైతుల పంట పొలాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రిప్ ఏజెన్సీలను సమన్వయం చేస్తూ రైతులకు సకాలంలో డ్రిప్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పండ్ల తోటలు పెంపకం, కూరగాయల సాగు, ఇతర ఉద్యానవన శాఖ కార్యక్రమాల లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### విత్తనాల డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న వ్యవసాయ విత్తన డీలర్లకు కలెక్టర్ శ్రీహర్ష శనివారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టపొం దిన డీలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్లమో కోర్సులో నేర్చుకున్న పరిజ్ఞానాన్ని రైతులకు ఉపయోగ పడే విధంగా కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. 2022-23 సంవత్సరం జిల్లాలో 2బ్యాచ్‌లలో మొత్తం 80మంది ఇన్పుట్ డీలర్లకు శిక్షణ ప్రారంభించామని తెలి పారు. 40 వారాలపాటు ప్రత్యేక తరగతులు, 8 వారాలు క్షేత్రస్థాయి సందర్శన చేయించామన్నారు. మార్చి 25 నుం చి మార్చి 28 వరకు తుది పరీక్షలు నిర్వహిం చామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లాఅధికారి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

### ఐటిఐని తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లిలోని ఐటిఐని శనివారం జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి ఐటిఐ లో 9 ట్రేడ్‌లు, 22 యూనిట్ల ఉన్నాయని, దాదాపు 472 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. పెద్దపల్లి లోని ఐటిఐ సెంటర్ కు క్యూ.సి.ఐ 8.5 గ్రేడింగ్ ఉందని తెలిపారు. దీన్ని మెరుగు పర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బి.వెంకటరెడ్డి, శిక్షణ అధికారులు, శ్రీనివాసరావు మల్లిఖార్జునరావు, దత్తాత్రేయ, పాల్గొన్నారు.

# సన్ రైజ్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు



**గరిడేపల్లి జులై 27(నినాదం):** కీతవారిగూడెం గ్రామం లో సన్ రైజ్ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబేలా బోనాలు ఎత్తుకొని అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "యోగి సంజయ్" అనే విద్యార్థి వేసిన పోతురాజు వేషం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపాల్ సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర పండుగ అయిన బోనాల యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించి, అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సీపీఆర్ నిర్వహణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం న్యూస్) :** అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం బారి నుండి కాపాడేందుకు ఎంతగానో ఉపకరించే సీ.పీ.ఆర్ నిర్వహణ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల వారికి సీ.పీ.ఆర్ శిక్షణ ఆవశ్యకతపై శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 'పునర్జన్మ' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటుకు లోనై ప్రాణాపాయ స్థితికి చేరిన వారికి సీ.పీ.ఆర్ ప్రక్రియను ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం మాట్లాడుతూ, సీపీఆర్ అనే చిన్న ప్రక్రియ ద్వారా ఎంతో విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని గమనించిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. ఆహారపు అలవాట్లు, మారిన జీవనశైలి వంటి అనేక కారణాల వల్ల ప్రస్తుతం అనేకమంది ఆకస్మికంగా గుండెపోటుకు గురవుతున్నారని, అత్యవసర చికిత్స అందక మృతి చెందుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాలలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సరైన విధానంలో సీపీఆర్ చేస్తే, కనీసం 10 మందిలో ఐదుగురు బ్రతికేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీ.పీ.ఆర్ టెక్నిక్స్ తెలుసుకున్న వారు, ఒక్కొక్కరు మరో పది మందికి నేర్పించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివల్ల ఆపద సమయంలో తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ రసూల్ బీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగూరావ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ జులై 27(నినాదం న్యూస్):** జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రాజగోపాల్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రికి రిప్రజెంటేషన్ ఇచ్చిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగాచౌటుప్పల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వ నియమాలు, మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని అన్ని శాఖల డివిజన్ కార్యాలయాలతో పాటు,రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రికి తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రాన్ని మినహాయిస్తే ఏకైక రెవిన్యూ డివిజన్ గా చౌటుప్పల్ ప్రాంతం ఉన్నదని..అన్ని కోర్టులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యుడీషరీ పొజిషన్లో ఉన్నదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి గుర్తు చేసిన గౌరవ శాసనసభ్యులు వీటితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకి కావలసిన పెండింగ్ కేసులకు సంబంధించి చౌటుప్పల్ ప్రాంతంలోని ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.వెంటనే లా సెక్రెటరీకి ఫోన్ చేసి పరిశీలించమని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను,కోశాధికారి పడమటి జైపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజులతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ చెందిన 40 మంది అడ్వకేట్లు ఉన్నారు.

నినాదం

## సంపాదకీయం

# పార్లమెంట్.. నీతి ఆయోగ్‌ల ప్రతిష్ట పెరగాలి!

బడ్జెట్ సమావేశాల్లో కూడా అధికార పార్టీ తీరు మారడం లేదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు నింపాదిగా, సమయోచితంగా, ప్రజలు మెచ్చుకునేలా సమాధానాలు ఇవ్వడంలో మంత్రులు విఫలం అవుతున్నారు. నీట్ పై జరిగిన చర్చలో ఇది కనిపించింది. ఇకపోతే సమావేశాల సందర్భంగా నిత్యం సభలో ప్రధాని ఉండడం లేదు. సమస్యలను లేవనెత్తినప్పుడు లేచి సమాధానం ఇవ్వడం బాధ్యత. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ కనీసంగా కేంద్రం బాధ్యతగా ఇంతవరకు సానుకూల సమాధానం ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సమావేశాల్లో చర్చలు కూడా నిష్ఫలం అవుతున్నాయి. అక్కడ కేంద్ర రాష్ట్రాల సమస్యలపై చర్చించడం లేదు. తాజాగా శనివారం జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పంజాబ్, కేరళ, జార్ఖండ్ తదితర రాష్ట్రాల సిఎంలు దూరంగా ఉన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం కేంద్రంపై ఉంది. వారు లేకుంటే ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం లేనట్లుగా గుర్తించి, వారిని పిలిచి మాట్లాడాలి. ఇకపోతే బిజెపియేతర రాష్ట్రాల సిఎంలు లేవనెత్తే సమస్యలపై అధికార బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, కేంద్ర మంత్రులు ఎదురుదాడితో దాటవేయడం సరికాదు. బడ్జెట్‌లో లోటుపాట్లను గుర్తించి... ప్రధాని మోడీ కూడా ఎందుకు ఇలా జరిగిందో చూస్తానని చెప్పలేక పోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు ఇవ్వకూడదా అన్నది చెప్పాలి. మీరిచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నారా అన్నది చెప్పాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ తదితర సమస్యలపై ఎందుకు చర్చించరో చెప్పడం లేదు. విభజన సమస్యలపై విధివిధానాలు లేకుండా పదేళ్లు గడిపారు. భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. పార్లమెంటులో చర్చ అన్నది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలి పోతోంది. పార్లమెంట్ , అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. గతంలో వాజపేయ్, అద్వానీ, పివి నసింహారావుల హయాంలో కూడా సమస్యలపై చర్చ జరిగేది. వారు నిత్యం సమావేశాల్లో పాల్గొనే వారు. కానీ ప్రస్తుతం సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. నిరుద్యోగం, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఏటా వరదలు వస్తున్నాయి. నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతోంది. వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. అయినా పట్టింపు లేదు. మోడీ పదేళ్ల అధికారంలో ఈ సమస్యలపై ఏనాడూ చర్చించ లేదు. సమస్యలను సమస్యగా చూడడం మానేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రధాని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. పార్లమెంట్‌ను నడిపించేం దుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి.. సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. వారిచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభల కు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడిరచేలా అధికార విపక్షాలు కలిసి పనిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యల పై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజా సమస్యలు పార్లమెంట్ దాకా రావు. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేం దుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. ఎందుకంటే నిరుద్యోగం వారికి కనపడడం లేదు. ధరల పెరుగుదల వారి లెక్కలోకి రావడం లేదు. వరదలు, ప్రజల బాధలు వారి లెక్కల్లో లేవోమో. ఇలాంటి పరిస్థితులను అధిగమించి కొత్త సంప్రదాయాలను నెల కొల్పాలి. భారత పార్లమెంట్ ప్రతిష్టను ఇనుమడిరప చేయాలి. నీతి ఆయోగ్ ప్రతిష్టను కూడా పెంచేలా చేయాలి.

# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

**హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన**

**అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు**

**బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం**

**కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం**

**హరీష్ రావుకు డిప్యూటి సిఎం భట్టి గట్టిగా కౌంటర్**





హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023`24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.’ అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము’ అని హరీష్ రావు వివరించారు. ఈ క్రమంలో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హరీష్ రావు మధ్య సంవాదం నడిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి హరీష్ రావు సవాల్ విసిరారు. భట్టి విక్రమార్క వస్తే.. రాష్ట్రంలో కరెంట్ ఎలా ఉందో అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద నిలబడి.. దారిలో వెళ్లే ప్రజలను అడుగుదామని అన్నారు. కరెంట్ సరఫరా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాగుందా? 8 నెలల కాంగ్రెస్ పాలనలో బాగుందా? అని ప్రజలనే అడుగుదామన్నారు. తమ పార్టీలో ఉండి వెళ్లిన కేకే ఇంటికి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వెళ్లినప్పుడు కరెంట్ పోయిందని గుర్తు చేశారు. ఇదే అంశాన్ని అన్ని పత్రికలు ప్రధాన శీర్షికలో ప్రచురించాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చురకలంటించారు. సభలో పదే పదే అడ్డుతగలకుండా ఉండే బాగుంటుందని హితవు చెప్పారు. జూపల్లిని ఉద్దేశించి నీ లిక్కర్ కత, మద్యం లెక్కలు అన్నీ చెప్తానంటూ సెటైర్లు వేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. ప్రతిపక్ష నేతలు మాట్లాడేటప్పుడు తమను టీవీలో చూపించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని చూపించడం లేదని కోడ్ చేశారు హరీష్ రావు. ఇక్కడ తమపైనా అలాగే వివక్ష చూపిస్తున్నారని అన్నారు. హరీష్ రావు ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాహుల్ గాంధీ కంటే పదిరెట్లు ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. కాగా, మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. రాహుల్ బాటలో నడవటం కాదు.. ఆయన చెప్పినట్లు ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు.. సభలో తాను మాట్లాడటానికి సమయం ఇవ్వాలని హరీష్ రావు కోరారు.బడ్జెట్ కంటే ప్రధానమైనది సభకు ఏం ఉందదన్నారు. బడ్జెట్‌పై ప్రసంగానికి సమయం ఇవ్వం అంటే ఎలా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము చేసిన అప్పులు మాత్రమే చెబుతున్నారని.. తాము పెంచిన ఆస్తుల గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవన్నీ చెప్పడానికి తనకు సమయం కావాలని హరీష్ రావు కోరారు.’బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. ఆ సంఖ్య ప్రకారం మీకొచ్చే సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి’ అని హరీష్ రావుకు స్పీకర్ సూచించారు. శ్రీధర్ బాబు సైతం హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారన్నారు. ఆయన సమయం అయిపోయిందన్నారు. సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

# ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

**ఈ నాలుగేళ్లలో మెట్రోను పూర్తి చేసే బాధ్యత మాదే**

**అవసరమైతే అక్బరుద్దీన్`ను కొండగల్‌లో గెలిపిస్తా**

**డిప్యూటి సిఎంను చేస్తానంటూ..రేవంత్ ఆసక్తికర ప్రకటన**

**ఎంఐఎంలో సంతోషంగా ఉన్నానంటూ అక్బర్ సమాధానం**

హైదరాబాద్,జూలై27:

తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. విపక్షాల విమర్శలు.. ప్రభుత్వం కౌంటర్.. ఇలా వాడీవేడిగా బ్జడెట్ పై వాదోపవాదాలు కొనసాగుతున్నాయి.. ఈ తరుణంలోనే.. శనివారం నాడు అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు.. అది కూడా డిప్యూటీ సీఎం పదవితోపాటు.. ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. దీనికి స్పందించిన అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు.. అసెంబ్లీలో ఏం జరిగిందో పరిశీలిస్తే.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు సమయం ఇచ్చారని.. తమకు నాలుగేళ్ల సమయం ఇస్తే చాంద్రాయణగుట్ట మెట్రో స్టేషన్ లో మిమ్మల్ని ఓటు అడుగుతానంటూ పేర్కొన్నారు. తాను గతంలో ఓబీసీ వ్యక్తికి టికెట్ ఇచ్చానని.. తమకు కూడా ఓబీసీలపై ప్రేమ ఉందని.. ఎంఐఎం అతని గెలుపు కోసం సహకరించాలంటూ కోరారు.. ఈ క్రమంలో.. అక్బరుద్దీన్ స్పందిస్తూ తాము ఎటువెళ్లాలంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీఫామ్‌పై కొడంగల్ నుంచి అక్బరుద్దీన్ పోటీ చేస్తే గెలిపించే బాధ్యతను తీసుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి ఆయనను గెలిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా అక్బరుద్దీన్‌ను తన పక్కనే కూర్చోబెట్టుకుంటానని చెప్పారు. అయితే, రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ.. మజ్లిస్ పార్టీలో తాను సంతోషంగా ఉన్నానని తెలిపారు. చివరి శ్వాస వరకు ఎంఐఎం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇద్దరూ సరదాగా మాట్లాడుకోవడంతో సభలో నవ్వులు విరిశాయి.. ఓ వైపు సీఎం.. మరోవైపు ఎంఐఎం లీడర్ వ్యాఖ్యలను అందరూ ఆసక్తిగా వింటూ నవ్వుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నగరంలో మెట్రో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మైట్రో రైలును నిర్లక్ష్యం చేసింది. మేం హైదరాబాద్‌కు తీసుకురాగలిగాం. కానీ గత ప్రభుత్వం ఓల్డ్ సిటీకి మెట్రోను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది. అసెంబ్లీ వేదికగా మాటిస్తున్నాను. ఈ ప్రభుత్వం గడువు ముగిసేలోగా ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొస్తాం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగుతాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరపున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ మీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించుకుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం’ అని వ్యాఖ్యానించారు.ఇందులో ఏ సందేహం వద్దు. ఫలక్ నుమా నుంచి చాంద్రాయణ్ గుట్ట వరకు రూ.2675 కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు పూర్తి చేస్తాం. భూసేకరణ ప్రక్రియ సైతం జరుగుతోంది. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని’ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.


# కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి



**ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి**

**జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం**

ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే 2011లో జూలై 28వ తేదీని ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బ తింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ





క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# నేటి నుండి మావోయిస్టు వారోత్సవాలు

- ఏజెన్సీలో ముమ్మర తనిఖీలు
- మావోయిస్టు కదలికలపై నిఘా
- టార్గెట్ నేతలకు హెచ్చరికలు జారీ



**ములుగు, జూలై 27, (నినాదం న్యూస్)**

మావోయిస్టు అమరుల వారోత్సవాలను విజయవంతం చేయడం కోసం మావోయిస్టు పార్టీ పెద్ద ఎత్తున సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28నుండి ఆగస్టు నెల మూడవ తేది వరకు నిర్వహించే వారోత్సవాలను విజయ వంతం చేయాలని సిపిఐ (మావోయిస్ట్) జేఎండబ్ల్యుపి మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గతేడాది నుండి రెండు వందల మందిపైగా మావోయిస్టులు అసువులు బాసినట్లు తెలిపారు. దీంతో పోలీసులు వారోత్సవాలను భగ్నం చేసేందుకు స్పెషల్ బలగాలతో పెద్ద ఎత్తున మోహరింపజేసి కూంబింగ్ చేపడుతున్నారు. ములుగు జిల్లా జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం సరిహద్దుల లో భారీగా బలగాలను మోహరించారు.

గోదావరి పరివాహక ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న పలు మండలాలతో పాటు కొత్తగూడ, గంగారం, మండలాల్లో చాపకింద నీరులా మావోయిస్ట్ తమ కొరియర్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఒక వైపు మావోయిస్ట్ నక్సల్స్ చేస్తున్న చర్యలు మరోవైపు నక్సల్ కార్యకలాపాలను నిర్వీర్యం చేసేందుకు పోలీసు లు చేపడుతున్న చర్యలలో ఏజెన్సీలోని గిరిజన గ్రామాల లో భయానక వాతావరణం నెలకొంది. మావోల వారోత్సవాల నేపథ్యంలో దుశ్చర్యలను పాల్పడే అవకాశ ముందనే సూచనలతో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ వాటిని ముందే పసిగట్టి తిప్పి కొట్టాలని పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా తెలంగాణ చతిస్గడ్ సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా బాధ్యుడు మండలంలో శనివారం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ పర్యటించారు. వరదం పంపు గ్రామాలను పరిశీలించిన ఆయన మావోయిస్టు కదలికలపై ప్రత్యేకంగా పెట్టాలని అధికారులకు సూచించారు అదేవిధంగా టార్గెట్ నేతలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఎవరు కూడా మావోయిస్టులకు సహకరించవద్దని ఎవరైనా సహకరించినట్లు తెలిస్తే పట్టిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు దీనిని బట్టి చూస్తే పోలీసు భద్రతను పటిష్టం చేస్తున్నట్లు అర్థమవుతోంది. మావోలు ఈ నేపథ్యంలో పోలీసు బలగాలు, పోలీస్ స్టేషన్ లు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు నిర్వహించే అవకాశమున్నందున జిల్లా వ్యాప్తం గా అప్రమత్తం చేస్తూ స్పెషల్ బలగాలతో గ్రామాలలో విస్తృత తనిఖీలు చేపట్టి వచ్చి పోయే వాహనదారులను పరిశీలించి కొత్త వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. మావోయిస్ట్ పార్టీలో కొనసాగిన మాజీలు, లొంగిపోయిన వారిని అదుపులో తీసుకొని విచారించి వ్యక్తిగత పూచీకత్తుపై పంపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాల యాలు, ఆస్తులను ఎలాంటి ముప్పు కలుగకుండా ఉండేందుకు మాజీలపై బాధ్యత పెట్టినట్లు తెలుస్తోంది. ఓ వైపు మావోల కదలికలు మరోవైపు పోలీసుల కౌన్సిలింగ్‌లతో మాజీల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి.

**టార్గెట్ నేతలకు హెచ్చరికలు**

మావోయిస్టు గతంలో టార్గెట్ చేసిన నేతలకు పోలీసులు ఇప్పటికే నోటీసులు జారీ చేసి ఈ వారం రోజులపాటు సురక్షిత ప్రాంతాలలో తల దాచుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు సర్పంచులు అధికార పార్టీ ముఖ్య నేతలు కూడా సురక్షిత ప్రాంతాల్లో ఉండాల్సిందిగా పోలీసులు ఆదేశించినట్లు సమాచారం గోదావరి పరిహక ప్రాంతాలు ఫెర్రీ పాయింట్లు పై ప్రత్యేకంగా పెట్టినట్లు తెలుస్తోంది . మావోయిస్టు కదలికలపై ప్రత్యేకంగా పెట్టిన పోలీసులు ఎప్పటికప్పుడు ఏజెన్సీ మండలాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు ఇక్కడ కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటికే పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు సమాచారం అటు మావోయిస్టులకు ఇటు పోలీసులకు సవాల్ గా మారిన మావోయిస్టు వారోత్సవాలు ఎలా కొనసాగుతాయోనని ఏజెన్సీ ప్రాంతవాసులు భయాందోళనకు గురవుతున్నారు.



బ్లూక్రాస్ సంస్థ చైర్మన్ అమలతో మేయర్లు శాంతి, అజయ్ యాదవ్

## కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తాం

- జవహర్ నగర్ మేయర్ శాంతి

**కాప్రా /జవహర్ నగర్, జులై 27: నినాదం న్యూస్**

కుక్కలను క్రిమిరహితం చేసి జవహర్ నగర్ ప్రజలకు రక్షణ కల్పిస్తామని మేయర్ శాంతి అన్నారు. ప్రముఖ బ్లూ క్రాస్ సొసైటీ ఛైర్మన్, ఫౌండర్ అమలతో జవహర్ నగర్ మేయర్ శాంతి శనివారం మదాపూర్ లోని కార్యాలయంలో కలిసి కార్పొరేషన్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ఇటీవల బాలుడిపై చోటుచేసుకున్న కుక్కల ఘటనను వివరించారు. ఈ సందర్భంగా అమల స్పందిస్తూ... కుక్కలకు సంతానోత్పత్తి నివారణ ఆఫరేషను చేయించాలని, క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు. జవహర్ నగర్ కుక్కల దాడిలో బాలుడు చనిపోవడం కలిచివేసిందని పేర్కొన్నారు. తెలంగాణలో విధికుక్కల సంఖ్యను తగ్గించేందుకు బ్లూ క్రాస్ స్వంచ్ఛంద సంస్థ తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం విధి కుక్కల సర్టిలైజేషన్ సమయంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏబీసీ ఫెసిలిటీలో అత్యాధునికి మౌలిక సదుపాయాలు ఉండలన్నారు. మేయర్ శాంతి మాట్లాడుతూ జవహర్ నగర్‌లో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని నివారించి ప్రజలకు ధైర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడుప్పల్ మేయర్ అజయాదవ్, కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, రామలింగం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత రెడ్డిని, రాజశేఖర్ రెడ్డిలను కలిసిన యునైటెడ్ చర్చ్ వెల్ఫేర్ అసోసియేషన్

**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని యూనిటెడ్ చర్చ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు చైర్మన్, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర నాయకులు కల్లోజి రవికుమార్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి ని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం క్రైస్తవులకు కావలసిన సంక్షేమం గురించి వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కులను హనుమంత రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమం లో కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్ చైర్మన్ బిషప్ గోడి శేఖర్, చీఫ్ పట్రన్ డాక్టర్ ప్రదీప్ శ్యామ్, నుతనంగ ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు పాస్టర్ రెవరెండ్ జెఫన్యా, జనరల్ సెక్రెటరీ పాస్టర్ దయానిధి, ట్రెజరర్ పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ మురళి నాయక్, పాస్టర్ పరిశుద్ధ రావు, రవికాంత్, జెర్మియా, ఆర్ విజయ్ కుమార్, టేకుమూడి రాజు మిగతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**చేవెళ్ల జులై 27 (నినాదం న్యూస్):**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో చదువు తున్న విద్యార్థి సర్బజిత్, జపాన్ లో జరగబోయే సైన్స్ ఫెస్టివల్‌కు వెళ్లేందుకు పరీక్ష రాసా రు. శనివారం హైదరాబాద్‌లో సైన్స్ ఇన్స్పైర్ పరీక్ష జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థా యికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 10/10 GPA సాధించిన విద్యార్థులకు ఇన్స్పైర్ స్కీం INSPIRE Scheme) నుండి ఇది ఒక అద్భుత అవకాశమని ఇన్స్పైర్ మనకు అవార్డ్స్, ఎన్ఐఎఫ్‌న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు ప్రతి రాష్ట్రం నుండి నలుగురు విద్యార్థులు చొప్పున జపాన్‌కు వెళ్లేందుకు అవకాశం లభించిందని మా కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఫారెస్ట్ పార్కుల తనిఖీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27 నినాదం న్యూస్:**

అటవీ సంరక్షణాధికారి, చార్మినార్ సర్కిల్ శ్రీఎస్. రాంబాబు, వికారా బాద్ జిల్లాలో గల 2024 సంవత్సరానికి సంబంధించిన ప్లాంటేషన్‌లను శనివారం నాడు తనిఖీ చేశారు. అందులో భాగంగా వికారాబాద్ రేంజ్ పరిధిలోని తిప్పాపూర్ రిజర్వు ఫారెస్ట్‌లోని 20 హెక్టార్ల ఎస్.ఎం.ఎం. ప్లాంటేషన్, పర్గి రేంజ్ పరిధిలోని మిట్టకోడూర్ రిజర్వు ఫారెస్ట్ లోని 10 హెక్టార్ల ఎస్.ఎం.ఎం. ప్లాంటేషన్, జాఫర్ పల్లిలోని అర్బన్ ఫారెస్ట్ పార్కును తనిఖీ చేశారు. వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి జి. జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ అధికారి కె. శ్యాం కుమార్, పర్గి రేంజ్ అధికారి ఎం.డి. అబ్దుల్ హై, సంబంధిత సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

## రక్త దానం ప్రాణదానం

**చేవెళ్ల జులై27 (నినాదం న్యూస్):**

రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు అవ్వాలని విశ్వహిందూ బజరంగ్దళ్ నాయకులు ధర్మ ప్రచారక్ చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం చేవెళ్ల మహేందర్ రెడ్డి హాస్పిటల్‌లో సర్జరీ కోసం O+ve పాజిటివ్ రక్తం అత్యవసరంతో విశ్వహిందు పరిషత్ భజరంగ్ ధల్ నాయకులను సంప్రదించారు. వారు స్పదించి చేవెళ్ల పట్టణంలో మేడిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, రెడ్డిపల్లి, గ్రామానికి చెందిన సందీప్,ధర్మసాగర్ గ్రామ గణేష్ పుట్టినరోజు సంప్రదించగా వారందరూ వెంటనే స్పందించి ముందుకు వచ్చి రక్త దానం చేసారు. విశ్వహిందూ బజరంగ్దదళ్ నాయకులు మాట్లాడుతూ అడిగిన వెంటనే రక్తదానం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలు అవ్వాలని, రక్తదానం చేయడంవల్ల మరొకరి ప్రాణాలు నిలిపిన వారు అవుతాం ని, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నర్సింహ్ములు 43వ సారి రక్తదాన సేవకులు ప్రభాకర్ యదవ్ ఏబీవీపీ మాజీ విభాగ్ కన్వీనర్ శ్రీకాంత్ శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.



## బిజెపిని వ్యతిరేకిస్తే సిబిఐ వస్తుంది

ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**కొడంగల్ జులై 27 నినాదం న్యూస్ :**




బిజెపిని ఎవరు వ్యతిరేకించిన సిబిఐలను ప్రయోగిస్తుందని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం కోడంగల్ లోని ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. కోడంగల్‌లో ముస్లింలకు జూని యర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఉర్దు పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోనే టీచర్లు లేకపోవడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారని మైనార్టీల కు కేటాయించిన ఆ నిధులను పక్కదారి పట్టకుండా మైనారిటీల కోసమే ఉపయోగించాలన్నారు. మైనారిటీలకు ఎలాంటి సమస్య వచ్చిన అండగా నిలబడి పోరాటం చేసేది ఎంఐఎం పార్టీ ఒకటేనని, బిజెపిని ఎదుర్కొనే శక్తి ఎంఐఎంకు మాత్రమే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోపాటు ప్రాంతీయ పార్టీలు ముస్లింలకు రాజకీయాలలో సరైన అవకాశాలు కల్పించడం లేదని ఆయన అన్నారు. ముస్లిం మైనారిటీ యువకులు రాజకీయాలలోకి రావాలని, ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మైనార్టీలపై విపరీతంగా దాడులు పెరిగిపోయాయన్నారు. ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బి. గుల్షన్. చార్మినార్ ఎమ్మెల్యే అప్సర్ ఖాన్. అబ్దుల్ హై ది. నజీర్, అబ్దుల్ మనన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బిల్లులను చెల్లించండి : సిపిఐ

**చేవెళ్ల జులై 27(నినాదం న్యూస్):**




ఉపాధి పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంను చేవెళ్ల పట్టణంలో అంబేద్కర్ భవనంలో జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందల ప్రతివారం ఉపాధి కూలీల అకౌంట్లో కూలీ డబ్బులు జమ చేసిన ప్రభుత్వం ఎలక్షన్ తర్వాత ఏడు వారాలవుతున్న ఎందుకు డబ్బులు జమ చేయక పోతుంది అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన వ్యవసాయ కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని దానికి కారణం ఎన్నికల ముందల హామీలతో పేదలను స్వర్గంలో తేలి ఆడేలా హామీలు ఇవ్వడమే ఆయన దుయ్యబట్టారు. చిత్తశుద్ధి లేని నాయకులను ప్రభుత్వాలను ఎన్నుకోవడం వల్లనే ఈ పరిస్థితి ఆపరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాది హామీ బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 29 సోమవారం నాడు వీధి సమస్యపై కలెక్టర్ కార్యాలయాల దగ్గర ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు.ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడం కోసం మరో ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని దానికి పేదలందరూ వ్యవసాయ కార్మికులందరూ సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య కార్యక్రమాల రిపోర్టు కౌన్సిల్లో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం ప్రభు లింగం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గీత పనివారల సంఘం జిల్లా నాయకులు సుధాకర్ గౌడ్, సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి తదితరులు మాట్లాడారు. 23మందితో నూతన కౌన్సిల్‌ను ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా జే అంజయ్య ప్రధాన కార్యదర్శిగా బుద్ధుల జంగయ్య కార్యానిర్వక అధ్యక్షులుగా ఎస్ లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా రమేష్ యాదవ్ ఎం కృష్ణ సహాయ కార్యదర్శిగా గాలయ్య ఆనంద్‌తో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య చౌదరి, గుడా మండల కార్యదర్శి వెంకటేష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి నరసింహ, స్వరూప, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, స్వరూప, మండల ఏఐటియుసి అధ్యక్షుడు శివ, ఆనందం, నర్సింలు, కృష్ణయ్య, సిబి చంద్రయ్య, సి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్ మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డి వైద్య కళాశాలకు తల్లి మృతదేహం అందజేత

**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన ప్రగతి నగర్ మాజీ సర్పంచ్ దుబ్బాక దయాకర్ రెడ్డి తల్లి దుబ్బాక వజ్రమ్మ శుక్రవారం నాడు మృతి చెందారు. వజ్రమ్మ మృతి చెందిన సమయంలో దయాకర్ రెడ్డి ఆయన సోదరి కుకునూరు సరళ, ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నారు. తమ తల్లి వజ్రమ్మ భౌతిక కాయాన్ని దహనము చేసినా, ఖననం చేసినా ఎవరికి ప్రయోజనం ఉండదని సామాజిక దృక్పదముతో కుటుంబ సభ్యులందరూ ఆలోచించారు. దుబ్బాక వజ్రమ్మ భౌతిక కాయని స్వచ్ఛందంగా జూలై 27 న మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ బాచుపల్లి మెడికల్ కలాశాలకు వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మానవ శరీరంపై శరీర అవయవాల పనితీరు వంటి విజ్ఞానం పొందుటకు మృతురాలి భౌతిక కాయాన్ని అందజేశారు. మనిషి మరణించిన అనంతరం భౌతికకాయాన్ని (దేహాన్ని) కాల్చి పూడ్చడం కన్నా మెడికల్ కళాశాలకు ఇవ్వడం వల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగప డుతుందని మమత మెడికల్ కళాశాల డీన్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బి, నవీన్ కుమార్, అనాటమీ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీలు దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు.

## కొలను హనుమంత రెడ్డిని కలిసిన ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్, జులై 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామం ప్రణీత్ అంటిలియా గేటెడ్ కమ్యూనిటీలో నెలకొన్న సమస్యపై గేటెడ్ కమ్యూనిటీ వాసులు రోడ్ సమస్యపై కొలన్ హన్మంత్ రెడ్డినీ కలిసి సమస్యలు వివరించారు. గేటెడ్ కమ్యూనిటీలో నెల కొన్న సమస్యలను విన్న కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలు పరిష్క రించాలని సూచించారు. అనంతరం హనుమంత రెడ్డి కమ్యూనిటీకి వెళ్లి వారి సమస్యను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరేళ్ళలో శిక్షా సప్తహ్



**చేవెళ్ల జులై 27(నినాదం న్యూస్):**

శిక్షా సప్తాహ్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ డేను నిర్వహిం చారు. ఇందులో భాగంగా పాఠశాలలో "ఈకో" క్లబ్బులను ఏర్పాటు చేసి మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్క విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ శిక్షా సప్తః కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల యొక్క నైపున్యాలను, సృజనాత్మతను పెంపొందించేందుకు జూలై 22 వ తేదీ నుండి 28 తేదీ వరకు 7 రోజులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజు ఒక ప్రత్యేకమైన కార్యక్రమం చేపడుతున్నమని అన్నారు. అందులో భాగంగా 6వ రోజు విద్యార్థులతో మొక్కలను నాటించి ఆ మొక్కల యొక్క సంరక్షణ విద్యార్థుల కే అప్పగిం చామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేయడం ద్వారా విద్యార్థులకు చిన్న వయసు నుండి మంచి ఆలోచనలు కలిగి భవిష్యత్తులో గొప్పవాళ్ళుగా ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ ప్రకాశ్ రెడ్డి, చాముండేశ్వరి, నర్మదా, విద్యార్థుల తల్లి తండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో ఎర్త్ వర్క్ పూర్తి

**సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**



**గఖమ్మం.జిల్లా ప్రతినిధి జూలై 27(నినాదం న్యూస్),**



సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్ పూర్తయినట్లు, స్ట్రక్చర్‌ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు రూ.70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని తెలిపారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులున్నారు.

శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో

## ఘనంగా బోనాల పండుగ వేడుకలు

- పోతరాజులు శివసత్తుల వేషధారణలతో చిన్నారులు
- నెత్తిన బోనాలు ఎత్తుకొని చిత్తారమ్మ ఆలయానికి చేరుకొని ముక్కులు చెల్లించిన పాఠశాల విద్యార్థులు

**కుత్బుల్లాపూర్, జులై 27 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగ వేడుకలు గాజులరామారం డివిజన్లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో వైభవంగా నిర్వహించారు. శ్రీఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు చదువు, ఆటపాటలతోపాటు మన సాంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు నేర్పించడం తమ పాఠశాల ప్రత్యేకత అని పాఠశాల చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదం డ్రులు ఉపాధ్యాయుల సహకారంతో మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపు కునే బోనాల పండుగ విశిష్టతను కళ్లకు కట్టేలా విద్యార్థులకు చూపించడానికి శ్రీఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్‌లో బోనాల పండుగ ఎంతో ఘనంగా నిర్వహించామన్నారు. బోనాల వేడుకలు సందర్భంగా పాఠశాల చిన్నారులు పోతరాజులు, శివసత్తుల వేషధారణలతో ఆకట్టుకోగా మరి కొంతమంది విద్యార్థులు నెత్తినె బోనం పెట్టుకొని పాఠశాల నుండి చిత్తరమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా ఉన్నదని రాబోయే కాలంలో మరిన్ని వేడుకలు జరుపుటకు తమ పాఠశాల యాజమాన్యం సంసిద్ధంగా ఉన్నదని సొంటి రెడ్డి పున్నారెడ్డి వివరించారు.











## ఘనంగా మంజుల జన్మదిన వేడుకలు

**కారేపల్లి, జూలై 27 (నినాదం న్యూస్):**



కాంగ్రెస్ పార్టీ ఉమెన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జన్మదిన వేడుకలు శనివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి మంజులకు తినిపించారు. శాలువాలు, పూలమాలలతో అంగరంగ వైభవంగా వేడుకను నిర్వహించారు. అనంతరం మంజుల జన్మదిన సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి, లంబాడిల ఐక్యవేదిక "లైవ్" మండల కన్వీనర్ బానోత్ కళ్యాణ్ నాయక్, నాయకులు భీముడు నాయక్,పెద్దబోయిన ఉమాశంకర్, వినోద్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు ఎండి హనిఫ్, బోడ రవి, సంగు నాగయ్య, ఎస్కే తాజుద్దీన్, శివాజీ సీనియర్, గుగులోత్ హర్ష నాయక్, శ్రీను, మీసాల వెంకటేశ్వర్లు, గుమ్మిడి నరసింహారావు, అనంతరామయ్య, సట్టు వీరభద్రం, రవి, ఎస్ కే యాకూబ్, ఎస్.కె షేర్ మజీద్, దుండి పవన్, తురక సందీప్, తాళ్ల సన్నీ, పొడుగు పెంటయ్య, బుగ్గ సురేందర్, తాటి రామారావు, తాటి విష్ణు, సుర్నపాక మహేష్, కోరేం నరేష్,దూడ చిరంజీవి, నాలి నాగేందర్, వై హేమంత్, కనకం పవన్ కళ్యాణ్, గడ్డం వెంకటేశ్వర్లు, దేగల ఉపేందర్, పచ్చిపాల వెంకట్,పచ్చిపాల యుగంధర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 7.31% నిధులు కేటాయింపు అన్యాయం

- విద్యార్థి సంఘాల నిరసన



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 27) నినాదం న్యూస్)**

విద్యారంగానికి 7.31% నిధులు కేటాయించడం అన్యాయం అని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ ఆరోపించారు. విద్య రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఖమ్మంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర పిడిఎస్‌యు, పివైఎల్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర కోతలను మిగిల్చారని ఆరోపించారు. ఈ కేటాయింపులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని మండిపడ్డారు. సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయాలంటే కనీసం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను విద్యారంగానికి కేటాయించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. గురుకుల ఉపాధ్యాయ అర్హత సాధించి, గురుకుల బోర్డు అవకతవకల వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీస్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉమాశంకర్ సర్వేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బచ్పన్ ప్లే స్కూల్‌లో బోనాలు సంబరాలు

**కుత్బుల్లాపూర్, జులై 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్, వెంకటేశ్వర నగర్‌లోని బచ్పన్ ప్లే స్కూల్‌లో శనివారం పాఠశాల ఛైర్మన్ టి.వి.ఆర్. కోటిరెడ్డి ఆధ్వర్యంలో బోనాలు పండుగ సంబరాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ బృందం అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు పోతరాజు, అమ్మవారి వేషధారణలో విచ్చేయటంతో పాఠశాల ఆవరణంతా పండుగ వాతావరణాన్ని తలపిం చింది. చిన్నారులకు పండుగల పట్ల అవగాహన కల్పించే బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉండాలని ఛైర్మన్ కోటిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వాలు

- మాణిక్యారంలో లాలయ్య సంస్మారణ సభ



**కారేపల్లి, జిల్లా 27 (నినాదం న్యూస్):**



కారేపల్లి : రైతును రాజు చేస్తామని ఎన్నికల అవసరానికి హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత రైతును అప్పుల కుప్పకు రాజును చేస్తున్నా రని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఇటీవల ఇంజక్షన్ వికటించి మృతి చెందిన రేపాకుల లాలయ్య సంస్మరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. వ్యవసాయం సబ్సిడీలు తగ్గిపోయి వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు వ్యవసాయం విడిచివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాణిక్యారం శాఖ కార్యదర్శిగా అందిరిని మెప్పించి, ఒప్పించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అమరజీవి రేపాకల లాలయ్య సైతం వ్యవసాయంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని గిట్టుబాటు కాక వాచ్‌మెన్‌గా ఉండాల్సి వచ్చిందన్నారు.

**సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడ కార్యకర్త లాలయ్య :** సీపీఐ(ఎం) కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడి ఉన్న కార్యకర్త లాలయ్య అని కొనియాడారు. శాఖ కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించటంలోను, పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ పార్టీ ప్రత్యార్థులను మెప్పించే సామర్థ్యం లాలయ్య సొంతమన్నారు. లాలయ్య మృతి కుటుంబానికేకాక పార్టీకి తీరని లోటన్నారు. లాలయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుదన్నారు. పోతర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మండల నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, దాసరి మల్లయ్య, పండగ కొండయ్య, కే.ఉమావతి, కరపటి సీతారాములు, దమ్మాలపాటి ప్రభాకర్, గ్రామ పెద్దలు మేకల వీరన్న, శివలింగం, ఈదర కోటేశ్వరరావు, భూక్యా రంగారావు, అజ్మీర శోభన్‌నాయక్, రాజు, వీరబాబు, లాలయ్య కుటుంబ సభ్యులు భార్య వీరమ్మ, కూతురు నవ్య పాల్గొన్నారు.

# ఉప్పొంగిన వరద గోదావరి

- పొంగిపొర్లుతున్న ఉపనదులు
- ముంపు కు గురవుతున్న ముంపు ప్రాంతాలు
- అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం



**మణుగూరు జూలై 27(నినాదం న్యూస్) :**

పది రోజుల్లో రెండోసారి గోదావరి వరద పొంగిపొర్లుతోంది. శనివారం మధ్యాహ్నం గోదావరి నీటిమట్టం 53 అడుగులు దాటుతంతో మణుగూరు పినపాక అశ్వాపురం బూర్గంపాడు మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం రెడ్ ఎలర్ట్ ప్రకటించారు. బూర్గంపాడు మండలంలో రెడ్డిపాలెం సార్పాక మధ్య గోదావరి వరద రోడ్డుపైకి రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇరవెండి వద్ద గోదావరి పొంగి పొర్లుతుంది దీంతో ఐటిసి ఫ్యాక్టరీ వేస్ట్ వాటర్ బ్యాక్ వాటర్‌గా మారి చుట్టుపక్కల గ్రామాలను ముంచి వేస్తుంది. అశ్వాపురం మండలంలో సిన్సియర్ల కుమ్మరిగూడెం అమ్మగారి పెల్లి గ్రామాల్లో వరద గోదావరి తన ప్రవాహాన్ని చూపుతుంది. ముంపు గురి అయ్యే ప్రాంతం వాసులను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మణుగూరు మండలంలో రాయి గూడెం కమలాపురం కొండాయిగూడెం రామంజిరం తదితర ప్రాంతాల్లో గోదావరి వరద ప్రవాహం ఉధృతంగా ఉంది. అలా చెప్పినపాక మండలం రాయి గూడెం చింతల బయ్యారం సింగిరెడ్డిపల్లి భూపతిరావు పేట టీ కొత్తగూడెం తదితర గ్రామాల్లో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తూ ఉంది. గోదావరి పరివాహక ప్రాంతాలను మూడు మండలాల్లో అధికారులు ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ రెడ్ అలర్ట్ ప్రకటించారు. గోదావరి నది ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పరివాహ ప్రాంతాలను జనసంచారం లేకుండా మత్స్యకారులను సందర్శికులను అనుమతించడం లేదు. మత్స్యకారులను కూడా గోదావరిలో చేపలు పట్టడం నిషేధిస్తూ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టారు. ఇప్పటికీ వాతావరణ శాఖ రాబో నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉండటం ప్రకటించడంతో పోలీసు రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గోదావరి ఉపనదులైన మంజీరా ప్రాణహిత తాళి పేరు ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద ప్రవాహం రావడంతో గోదావరి నది గంటకు పెరుగుతూ 53 అడుగులు చేరుకున్న చేరుకుంది. రాత్రికి రాత్రి గోదావరి పెరగడంతో ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారులు కొంత నిర్లక్ష్యం వహించిన సకాలంలో ఎటువంటి నష్టం లేకుండా చర్యలు చేపట్టారు. గోదావరి బ్యాక్ వాటర్ తో అనేక వాగులు గొర్రెలలో నీరు ఎగబోటు వేయడంతో ఇప్పటికీ అనేక గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రమాదం నుంచి ప్రజలను కాపాడేందుకు అధికార యంత్రాంగం మరపడవలను లాంచీలను రంగంలోకి దింపి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను సేవలకు వినియోగించుకుంటున్నారు. అశ్వాపురం మండలం దుమ్ముగూడెం మండలం మధ్యలో గోదావరి నదిపై నిర్మించే సీతమ్మసాగర్ సీతారామ ప్రాజెక్టు రెండు ప్రాజెక్టు కూడా ముంపుకు గురవడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.



# స్మార్ట్ కిడ్జ్‌లో బోనాల సంబురం

**బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో వేడుకలు**

**ఖమ్మం, జూలై 27, ( నినాదం న్యూస్):**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయినీలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా సెట్టింగ్ లో అమ్మవారిని ఉంచి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాల మొక్కలు చెల్లించారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయినీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి



ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## చింతకాని తహసీల్దారుగా అనంతరాజు బాధ్యతలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి చింతకాని జూలై 27(నినాదం న్యూస్)**

చింతకాని మండల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.అనంతరాజును కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి, వారిని శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో.చింతకాని మండల ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పెంట్యాల అప్పారావు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్ మసీద్, గుండాల రాం బాబు, కంచం కోటేశ్వరరావు, ఇటికరాల లెనిన్, ఆత్మకూరి రవి కుమార్, ఎస్కే ఖాసీం, దండాలపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇల్లందు,జూలై27(నినాదం న్యూస్):**

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన రావుల సాంబశివ తల్లి సమక్క అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం పెద్దలు దండు సారయ్య(సారిక) మృతురాలి భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5000/- ఆర్థిక సహాయం చేసి భరోసా కల్పించారు.

# శిథిలావస్థలో పాఠశాల భవనం

- వర్షానికి కురుస్తున్న తరగతి గదులు
- ఇరుకు గదుల్లో విద్యార్థి చదువులు
- పునాది దశలోనే మన ఊరు మనబడి పనులు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. ముందుకు సాగని పనులు
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరుతున్న విద్యార్థి తల్లిదండ్రులు



**ఆళ్లపల్లి జూలై 27 నినాదం న్యూస్**

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ ఆ హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా కొంతవరకు నిధులు కేటాయించి భవనాల నిర్మాణం చేపట్టమన్నప్పటికీ పునాది దశలోనే మర్కోడు ఎంపీపీఎస్ పాఠశాల తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని మర్కోడు ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల రెండు భవనాలులో 1 తరగతి నుంచి 5వ తరగతి నిర్వహిస్తుంటారు. ఇందులో రెండు భవనాలు శిథిలావస్థగా మారి వర్షం వస్తే బిల్డింగ్ అంత స్లాపు ఎప్పుడు పెచ్చులూడి పడుతుందో తెలియదు కానీ నిమ్ము ఉండి వాటర్ పడుతుండగా తరగతి గదిలో విద్యార్థులు కూర్చోలేకపోతున్నారుని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ద్వారా మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నిధులు కేటాయించి భవనాల నిర్మాణం చేపట్టమన్నప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు ఆగిపోయి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు విద్యన భ్యసించడానికి 70 మంది విద్యార్థుల విద్య బోధనకి సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం స్లాపు ఎప్పుడు ఏ సమయంలో పెచ్చులూడి పడుతుందో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల ప్రహరి గోడ సరేనా భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మన ఊరు మనబడి అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ఎంపీపీఎస్ పాఠశాల 70 మంది విద్యార్థుల వసతులపై దృష్టి సారించాలని, విద్య శాఖ ఎంఈఓ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల మరమ్మత్తుల పనులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సతీష్, రవి, శ్రీకాంత్, నవీన్, రాము, సుధాకర్, నాగేష్, శ్రావణ్, రంజిత్, శేఖర్, శ్రీను కోరుకుంటున్నారు.

## భూగర్భ జలాల వృద్ధికి ఇంకుడు గుంతలు దోహదం

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, జూలై 27, (నినాదం న్యూస్):**

సహజ వనరుల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ నిర్మిస్తున్న ఇంకుడుగుంతల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ శనివారం తనిఖీ చేశారు. భూగర్భ జలాల వృద్ధికి ఇంకుడుగుంతలు ఎంతో దోహదం చేస్తాయని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చేపడుతున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు, ఉద్యోగుల సౌకర్యం కొరకు కలెక్టరేట్ వద్ద అన్ని బస్సులు ఆగేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. బస్ షెల్టర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ తదితరులు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు నిరాశ జనకాలు

**ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 27(నినాదం న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల పార్లమెంట్, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లు నిరాశ పూరితంగా ఉన్నాయని ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మొహమ్మద్ అసద్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ పై తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూ సామాన్య ప్రజల సంక్షేమం, అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని ఆరోపించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో పేదప్రజల అభివృద్ధిని విస్మరిస్తూ కార్పొరేట్లకు పెద్దపీట వేసిందని విమర్శించారు. అంతేకాకుండా మతోన్మాద వైఖరి అలంభించినట్లు బడ్జెట్లో కొట్టొచ్చినట్లు కనిపించిందని తెలిపారు. పేదలతో పాటు మధ్యతరగతి వర్గాల ఆర్థిక పరిస్థితి ఈ బడ్జెట్ కారణంగా మరింత దిగజారే ప్రమాద ఘంటికలను మోగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల రవాణా సదుపాయం గల అతిపెద్ద వ్యవస్థ రైల్వే బడ్జెట్‌లో సైతం కార్పొరేట్ అనుకూల వైఖరిని స్పష్టం చేస్తోందని మహమ్మద్ అసద్ అన్నారు. మధ్యతరగతి వర్గాలతో పాటు పేద ప్రజల వాహనం ద్వి చక్రానికి ట్యాక్స్‌లు పెంచి, సంపన్నులు కొనుగోలు చేసే విమానాలకు మాత్రం టాక్స్‌లు తగ్గించటం గమనార్హం అన్నారు. అధిక శాతం మధ్యతరగతి వర్గం లాభాలను ఆశించి, కొనుగోలు చేసే షేర్ల విషయంలో వచ్చే ఆదాయంపై కూడా కోతలు విధించడం బడ్జెట్ ఎవరి ప్రయోజనాలకు అనుగుణంగా ఉందనేది తేటతెల్లంగా కనిపిస్తుందన్నారు. ముఖ్యంగా మౌళిక రంగా లైన నీరు, వ్యవసాయం అంశాల్లో కూడా నిధుల కేటాయింపులలో కోతా, వ్యవసాయ కూలీలకు ఉపాధికి హామీ కల్పిస్తున్న ఉపాధి హామీ పథకంలో సైతం నిధుల తగ్గింపు, పంటల బీమా, పిఎం కిసాన్ వంటి పథకాలలో కూడా బోటా బోటిగా నిధుల ప్రతిపాదన, పేదలు, రైతులు, మహిళలు, పిల్లలు కు సంబంధించిన పథకాలలో సైతం నిధుల కేటాయింపులలో కోతలు పెట్టడం ఆహారం, వంట గ్యాస్, పెట్రోలియం, యూరియా కేటాయింపులలో తగ్గింపులు, మైనార్టీలకు సంబంధించి వివిధ రకాల పథకాలలో కూడా కోతలు పెట్టడం ఈ బడ్జెట్ కార్పొరేట్‌ల బడ్జెట్, ఈ బడ్జెట్ కుర్చీని కాపాడుకునే బడ్జెట్‌గా అభివర్ణించారు. నేడు వ్యవసాయం అంటే ముఖ్యమైన రంగాలకు సంబంధించి కేటాయింపుల విషయంలో రాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రదర్శించిన వ్యత్యాసం వివక్ష పూరితంగా ఉందని దుయ్యబట్టారు. మైనార్టీల అభివృద్ధికి ఉపయోగపడకుండా బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు క్యారీ ఫార్వర్డ్‌గా ఉంటున్నాయని ఆరోపించారు.



వికేంద్రీకరణ వల్లనే ఇదంతా జరుగుతుందని, ఇది దురదృష్టం అని, ఇటువంటి పునా రావృతం కాకుండా చూడాలని హితవు పలికారు. బేటి పడావో, బేటి బచావో నారీ సమ్మాన్ అంటూ పదేపదే నినదించే ఎన్‌డిఎలోని అతిపెద్ద పార్టీ, భారతీయ జనతా పార్టీ నుండి ప్రధాని, ఆర్థిక శాఖ మంత్రిలు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ మహిళలు, పిల్లలుకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలకు గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 21, 523.13 కోట్లు కేటాయింపులు జరుగగా ప్రస్తుత 2024 -25వ ఆర్థిక సంవత్సరానికి 21, 200 కోట్లను మాత్రమే కేటాయింపులు చేశారు. మహిళ భద్రత పథకాలకు సంబంధించి గత (2023 -24) ఆర్థిక సంవత్సరంలో 1,009 కో ట్ల రూపాయలు కేటాయింపులు చేయగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 155 కోట్లకు తగ్గించారు. ఇంకా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల అంశాలకు సంబంధించి 13 విషయాలకుగా నూ కేవలం ఎనిమిది విషయాలలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేసిందని చెప్పారు. కాగా మరో ఐదు అంశాలను సంబంధించి ప్రస్తావన లేకపోవడం గమనార్హం అన్నారు. మహిళలకు సంబంధించి ఎల్పిజి సిలిండర్‌లకు సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు మాత్రమే కేటాయింపులు సరిగ్గా జరిగాయని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ అభివృద్ధి నిధి కోసం 51983.09 కొట్టను బడ్జెట్లో ప్రతిపాదించగా అందులో 25048 కొట్టను మాత్రమే ఖర్చుపెట్టారు. అంటే 100లో 48 శాతం మాత్రమే ఖర్చు చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకు సంబంధించి ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంపుదల చేసిన ప్రభుత్వం రెండువేల ఐదువందల కోట్లు అవసరం కాగా బడ్జెట్లో కేవలం 1,065 కొట్టను మాత్రమే కేటాయించింది. ప్రభుత్వం కేటా కేటాయింపులు చేయడమే కాకుండా వాటి ఖర్చుపై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. అప్పుడే పేదల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని పీఠం పలికారు.

## నూతన ఎంపీడీవోగా ధీరావత్ శ్రీను బాధ్యతలు

**ఆళ్లపల్లి జూలై 27 నినాదం న్యూస్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ అభివృద్ధి ప్రస్తుత అధికారి రమాదేవి ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో మహబూబాబాద్ జిల్లా నర్సింలుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి విధులు నిర్వహిస్తున్న ధీరావత్ శ్రీను ఆళ్లపల్లి మండల నూతన ఎంపీడీవోగా శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పంచాయతి కార్యదర్సులు, మండల పరిషత్ సిబ్బంది, ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు శాలువతో సన్మానం చేశారు.



## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం

**-ఎంపీడీవో రవికుమార్**



**కేసముద్రం జూలై 27 (నినాదం న్యూస్):** ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేసముద్రం ఎంపీడీవో రవికుమార్ పిలుపునిచ్చారు. జాబ్ కార్డ్, పట్టాదారు పా స్ పుస్తకం కలిగి ఉండి ఐదు ఎకరాల లోపు భూమిని కలిగి ఉన్న చిన్న సన్నకారు రైతులు ఈ పథకం ద్వారా అన్ని రకాల పండ్ల తోటల పెంపకానికి అర్హులుగా పేర్కొన్నారు. పూర్తి వివరాలకు గ్రామపం చాయతీలో కార్యదర్శులను, క్షేత్ర సహాయ కులను మరియు మండలంలో ఏపీవో ను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

## దసరా రోడ్డులో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-అధికారులను ఆదేశించిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి**




**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 27 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 40 వ డివిజన్ కరీమాబాదు లోని దసరా రోడ్డులో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన వాటిని వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని మహానగర పాలక సంస్థ అధికారులు ఎస్సీ ప్రవీణ్ చంద్ర, కాంట్రాక్టర్ కు, సంబంధించిన ఇంజనీర్లను ఆదేశించిన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.దసరా రోడ్డు బీరన్న నగర్ ప్రజల ఫిర్యాదు మేరకు పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను గమనించి గత ఆరు మాసంల నుండి లీకేజీ వల్ల నీళ్లు వృధాగా పోవుచున్నదాన్ని, కల్వర్టు నిర్మాణం లేక త్రవ్వి వదిలేసిన గుంతల ను చూసి స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మహానగర పాలక సంస్థ ఎస్సీ ప్రవీణ్ చంద్ర కి తెలుపగా వెంటనే స్పందించి ఎస్ఇ ప్రవీణ్ చంద్ర,ఈ ఈ శ్రీనివాసరావు, డి ఈ రవి కిరణ్, ఏ ఈ ముజామిల్, కాంట్రాక్టర్ ఇంజనీర్లు శ్రీనివాసరాజు, హర్ష వందన్ తో కలిసి పరిశీలించినారు. లీకేజీలను అరికట్టాలని, ఉర్సు గుట్ట ముందు బీరన్న నగర్ లో కల్వర్టులను వెంటనే ఏర్పాటు చేయుటకు త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జి డబ్ల్యూ ఎం సి అధికారులను ఆదేశించిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

## పేద గిరిజన విద్యార్థి కల సాకారం



**కోదాడ,జూలై 28(నినాదం న్యూస్):** కోదాడ తేజవిద్యాలయలో 6 నుంచి 10వ తరగతి చదివిన మిత్యాతండాకు చెందిన పేద గిరిజన బిడ్డ భూక్యా ఆనంద్ సాయి ఐ.ఐ.టిలో సీటు సాధించి తన కల సాకారం చేసుకున్నాడని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జటావత్ రవీందర్ పేర్కొన్నారు.శనివారం తేజ విద్యాలయలో ఐ.ఐ.టి సాధించిన ఆనంద్ సాయికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఐ.ఐ.టి, జె.ఇ.ఇ - 2024రతదేశ స్థాయిలో 753వ ర్యాంకు సాధించిన ఆనంద్ సాయి కోదాడ మండలంలోని మిత్యాతాండకు చెందినవాడు. ఇతని నాన్న భూక్యా భిక్షం కోదాడ మున్సిపాలిటీలో 'స్వీపర్' గా పని చేస్తున్నాడు తల్లి కళావతి రైతు కూలీ. ఇద్దరు నిరక్షరాస్యులే అయినా కుమారున్ని మంచి స్థాయిలో చూడాలని పాఠశాల విద్యను 'తేజ విద్యాలయ' కొమరబండలో చేయించారు. మిత్యా తండా నుంచి ఐ.ఐ.టి సాధించిన మొదటి విద్యార్థి ఆనంద్ సాయి కావడం గర్వకారణంగా ఉందని తల్లి కళావతి చెప్పారు. జాతీయ స్థాయిలో ఐ.ఐ.టిలో మంచి ర్యాంకు సాధించి 'బెనారస్ ఐ.ఐ.టి' లో చేరబోతున్న ఆనంద్ సాయిని రిటైర్డ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, పోతుగంటి నాగేశ్వరరావు, స్వర్ణభారతి ట్రస్ట్ సభ్యులు చెన్నకేశవరావు, సుధాకర్ సభ్యులు ఆనంద్ సాయిని సన్మానించారు. కష్టపడి చదివతే ఎంతో గొప్పపేరున్న కళాశాలలో సీటు సాధించవచ్చని ఆనంద్ సాయి లాంటి పిల్లలునిరూపించారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని 'తేజ సంస్థల' వ్యవస్థాపక సభ్యుడు శ్రీరాం,జానకిరాములు పేర్కొన్నారు.

## సిపిఆర్ కార్డియోపల్మనేరి రిసాసిటేషన్, పునర్జన్మపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 27 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో డాక్టర్ కె వెంకటరమణ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో శనివారం సి పి ఆర్ కార్డియోఫల్మనేరి రిసాసిటేషన్, పునర్జన్మ పై వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ నిర్వహించడం




జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయు మార్గము, శ్వాస ప్రసరణ, డిఫిబ్రిలేషన్, షాక్ మొదలగు వాటికి సి పి ఆర్ చికిత్స చేసి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపినారు.సిపిఆర్ చేయు విధానము ప్రతి పౌరుడికి తెలిసి ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చునని తెలిపినారు. సిపిఆర్ చేయు విధానము ప్రత్యక్షంగా చేసి ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరిగినది.ముందుగా అపస్మారక స్థితికి చేరుకున్న వ్యక్తిని పండబెట్టి గుండె ఆగిపోయినప్పుడు మెదడుకు ఇతర ముఖ్య అవయాలకు రక్తప్రసరణ చేరడానికి అసమర్ధంగా గుండె కొట్టుకున్నప్పుడు, పలుసు రేటు ఆగిపోయినప్పుడు వెంటనే అతని శ్వాసను పరీక్షించి అతనికి సిపిఆర్ టెక్నిక్ ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చునని అది చేయూ విధానమును వివరించి చెప్పడం జరిగినది.శిక్షణకు హాజరైన వైద్య, ఆరోగ్య ధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిపిఆర్ చేయూ విధానం చేసి చూపించడం జరిగినది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పద్మశ్రీ, వైద్య, ఆరోగ్య ధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ ఓ విజయలక్ష్మి, డిపిఓ అర్చన, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊర పండుగలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనాలి

**-సర్వసమాజ్ కమిటీ కో. కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలో ఊర పండుగ లో నిజామాబాద్ జిల్లా ఇందూరు ప్రజలందరూ మన దేవతా మూర్తులా ( అమ్మలా ) ఊరేగింపులో భక్తి శ్రద్దలతో పాల్గొనీ అమ్మలా ( తల్లులా ) ఆశీర్వాదాలు పొందాలని సర్వసమాజ్ కమిటీ కో. కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ కోరారు. అనాదిగా మన పెద్దల ద్వారా సంప్రదాయంగా వస్తున్నా మన పెద్ద పండుగను పిల్లలు, పెద్దవాళ్ళు, మహిళలు ఆరోగ్యంగా వుండాలని, పాడి పంటలు, పశు సంపద దిన దినా అభివృద్ధి చెందాలని, ఏ దృష్ట శక్తులు కూడా మన ప్రజలపై పడవద్దనీ ఆ మహాతల్లులను పసుపు కుక్కుమాలు చల్లీ, కొబ్బరి కాయలు కొట్టి, కల్లు సాక పోసి, కోళ్లు, మేకలు తల్లులకు సమర్పించి ప్రసాదంగా స్వీకరిస్తారన్నారు. మన ప్రజలందరూ సిరి సంపదలతో విలసిల్లాలని, ఆయురారోగ్యాలతో వుండాలని ప్రతీ సంవత్సరం లాగానే సర్వసమాజ్ కమిటీ కుల సంఘాలతో కలిసి సంతోషంగా నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.

# సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- కలెక్టర్ రాహుల్ శర్మ**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 27 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో డా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పునర్జన్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకస్మాత్తుగా పడిపోయిన వ్యక్తులకు తక్షణమే సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎలాంటి కారణం కనీసం గుర్తించడానికి కూడా అవకాశాలు లేకుండా అకస్మాత్తుగా పడిపోతే అది గుండెపోటుకు కారణమని గుర్తించి తక్షణం సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సిపిఆర్ ప్రక్రియ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితిల్లో సిపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు సిపీఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు సిపిఆర్ చేయు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అంబులెన్సు వచ్చే వరకు సిపిఆర్ చేస్తూ ఉండాలని తెలిపారు. గుండెను వత్తిడి చేయడంతో పాటు నోటి నుండి శ్వాసను అందించాలని, అలాగే గడ్డాన్ని తలను క్రిందకు పైకి కదిలించాలని తెలిపారు. అనంతరం సిపిఆర్ ఎలా చేయాలో నమూనా చేసి చూపించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు నవీన్, వైద్యులు డా ప్రవీణ్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హామీలకు భరోసా లేని రాష్ట్ర బడ్జెట్



**కాటారం జూలై 27 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఏ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నిటినీ 100 రోజుల్లో అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్ లో ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా గిరిజనులకు మోసం చేసిందని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందని అన్నారు. హామీలలో కొన్నిటినైనా అమలు చేయడానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన గిరిజనులకు గుండు సున్నా ఇచ్చి ద్రోహం చేసిందని ఆరోపించారు.గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమీ లేదని నిరూపించిందన్నారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో గిరిజన సంక్షేమానికి 17,056 కోట్లు కేటాయించామని గొప్పగా చెప్పడం వాస్తవం కాదని అన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రగతి పద్దులో వాస్తవ కేటాయింపులు 14,457 మాత్రమేనని తెలిపారు. గిరిజనుల జనాభా నిష్పత్తి 10శాతం ప్రకారం 22వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులతో కలిపి కేవలం 17,056 కోట్లు మాత్రమే కేటాయించడం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమేనని అన్నారు.ట్రై కార్ సంస్థ ద్వారా గిరిజనులందరికీ 90 శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన 426 కోట్లలో తగ్గించి ఈ ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు.చేవెళ్ల డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ నిండు సభలో మూడు తెగలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ నేటికీ అమలు కాలే,...ఏకలవ్య కార్పొరేషన్,సేవాలాల్ మహారాజ్ కార్పొరేషన్, ఆదివాసీ కార్పొరేషన్, ఆ తెగలు అభివృద్ధి కొరకు ఒక్కొక్క కార్పొరేషన్ కి 1000 కోట్ల నుండి 500 కోట్ల నిధులతో కూడిన కార్పొరేషన్ ని నియమించాలని అన్నారు.అంబేద్కర్ అభయస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి గిరిజన బంధు తరహాలో 12 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తామన్న హామీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.సమ్మక్క సారక్క గ్రామీణ ఆదివాసి అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేస్తామన్న హామీని గాలికి వదిలేసారని ఆరోపించారు..తెలంగాణ రాష్ట్ర గిరిజన లో అన్ని తెగలకు సమానంగా అభివృద్ధి కొరకు ప్రతిపాదించాలి.2018 నుండి కార్పొరేషన్ సబ్సిడీలు. పారిశ్రామిక రంగం ఎంపికైన అభ్యర్థుల సబ్సిడీలు,మరియు ఉన్నతమైన చదువు కొరకు వెళ్లిన విద్యార్థుల స్కాలర్షిప్స్ నేటికీ పెండింగ్ ఉన్న నిధులు 30 కోట్లు నిధులను విడుదల చేయాలని అన్నారు.

### భారీ వర్షాలకు ఇండ్లు పంటలు దెబ్బతిన్న

# బాధితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 27 నినాదం న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులను మరియు వివిధ రకాల పంటలు దెబ్బతిన్నా రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కోరారు. శనివారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లయ్య, విముక్త చిరుతల పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్ లు మాట్లాడుతూ గత పది రోజులుగా రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనేక ఇండ్లు కూలి రోడ్డున పడి అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే రైతులు వేసిన వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయని వర్షపు నీటిలో మునిగి పోయాయి నష్టపోయారని అన్నారు. వెంటనే బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధించిన అధికారులతో విచారణ జరిపించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిన వారిలో ఎక్కువగా నిరుపేదలు ఉన్నారని చెప్పారు.ఇండ్లు కూలిన బాధితులకు 50వేల రూపాయల నగదు ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని, పంటలు దెబ్బతిని నష్ట పోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు అందించి ఆదుకోవాలని వారు కేంద్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# థైక్వాండోలో మెరిసిన వివేకవర్ధిని విద్యార్థినులు



**కేసముద్రం జూలై 27 (నినాదం న్యూస్):** హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ కుంగ్ ఫు కరాటే అండ్ తైక్వాండో పోటీల్లో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు కందాల వర్షిని,తోకల సౌమ్య లు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శనివారం పాఠశాలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు అనంతరం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 12 పోటీల్లో అందాల వర్షిని తోకల సౌమ్యలు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారన్నారు. పాఠశాలలో ఉత్తమ విద్యను అందించడమే కాకుండా క్రీడల పై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసమే హౌసింగ్ సొసైటీ ఏర్పాటు





**కోదాడ,జూలై 28 (నినాదం న్యూస్):** జర్నలిస్టులు హౌసింగ్ సొసైటీలలో యూనియన్లకు, రాజాకీయాలకు సంబంధం లేకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి విలేకరి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేయడం జరిగింది అని జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.శనివారం కోదాడ పట్టణ త్రివేణి కాలేజ్ లో కోదాడ నిర్వహించిన జర్నలిస్టుల కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏర్పాడిన నూతన హౌసింగ్ సోసైటీ కోదాడ జర్నలిస్టులదే అని చెప్పారు.సొసైటీ లో పార్టీలకు, యూనియన్లకు అతీతంగా అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జరలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల యొక్క సమస్యలను నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై నిరంతరం పోరాటం చేశామని, కానీ గత ప్రభుత్వం తాము ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు.జర్నలిజం వృత్తిని నమ్ముకొని అనేక పేద జర్నలిస్టులు ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని,తప్పనిసరిగా ఇప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల చిరకాల కల అయినా ఇండ్ల స్థలాల మంజూరుకై ముందడుగు వేస్తుందని, ఆ దిశగా సొసైటీ పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పడిశాల రఘు ,కార్యదర్శి శ్రీనివాస రావు, సీనియర్ జర్నలిస్టు హరికిషన్ రావు, డైరెక్టర్లు కోట రాంబాబు, మల్లికార్జున రావు, కుడుముల సైదులు, మరికంటి లక్ష్మణ్, షేక్ నజీర్, తంగళ్ళపల్లి లక్ష్మణ్, శ్రీకాంత్, గోపాల్, సైదులు, శీను, గోపి, నరేష్, సురేష్, లింగయ్య, మల్లయ్య వెంకటనారాయణ, శేఖర్, శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను బిఆర్ఎస్ దోచుకుంది

**- ఐఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్**



**హుజూర్ నగర్, జూలై 27(నినాదం న్యూస్ ) :** మిషన్ భగీరథ పథకం ద్వారానే కార్మికుల శ్రమను గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. శనివారం తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లోని డాక్టర్ జి ఎస్ ఆర్, ఐ ఎన్ టి యు సి భవన్ లో రాష్ట్ర కన్వీనర్ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ కనీస పీఎఫ్ ఈఎస్ఐ మినిమం వేజెస్ ఎనిమిది గంటల పని విధానం కూడా అమలు చేయడం లేదని కాంట్రాక్టర్ల చేతుల్లో మర బొమ్మలుగా ఉపయోగిస్తూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దోచుకున్నదని, ఇలాంటి శ్రమ దోపిడిని చూస్తూ ఐ ఎన్ టి యు సి ఎప్పుడు సహించబోదని డాక్టర్ జి. సంజీవరెడ్డి నాయకత్వంలో త్వరలో ప్రభుత్వ అధినేతలను కలిసి వీరి సమస్యల పట్ల సానుకూలవాతావరణం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని నాగన్న గౌడ్ తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ దద్దరిల్లాలి


**హుజూర్ నగర్, జూలై 27(నినాదం న్యూస్ ) :** ఎబిసిడి వర్గీకరణకై దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా దద్దరిల్లాలని ఎమ్మార్పీఎస్ సూర్య పేట జిల్లా ఇన్చార్జ్



పడిదేల రవి పిలుపునిచ్చారు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని టౌన్ హాల్లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశ%శీ% ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాను సారంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పడిదేల రవి మాదిగ పాల్గొని ఆగస్టు 9వ తారీఖున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ముఖ్య ఉద్దేశంగా మాదిగ మాదిగ ఉప కులాలు ఏబిసిడి వర్గీకరణ అయితే మా జీవితాలు బాగుపడతాయని చెప్పడం జరిగింది. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడ పటం జరిగిందిని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలోనే అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని కేంద్ర మంత్రివర్యులు సుష్మ స్వరాజ్ చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం మాయ మాటలతో కాలయాపన చేస్తూ కమిటీల పేరుతో మాదిగలను మరోసారి మోసం చేస్తుందని ఈ పార్లమెంటు సమావేశలో నైనా ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని 33 జిల్లాలున్న మాదిగలంతా ఉవ్వెత్తున ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధర్నా ప్రదర్శన లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ, హుజూర్ నగర్ టౌన్ అధ్యక్షు లు రెడపంగు రాము మాదిగ, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కష్టాల రవీందర్ మాదిగ, టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రాము మాదిగ, మేళ్లచెరువు మండల అధ్యక్షులు కుక్కల సుధాకర్ మాదిగ, హుజూర్ నగర్ మండల కోఆర్డినేటర్ కస్తాల సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 27( నినాదం న్యూస్):** మహిళా చట్టాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ సర్వీస్ ఆథారిటి వసంత సత్యనారాయణ పిళ్ళై అన్నారు .శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ




వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మహిళ సాధికారత కేంద్రం , భరోసా, షీటీం సఖి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత న్యాయవ్యవస్థలో ప్రజా భద్రత కోసం ఎన్నో రకాల చట్టాలు రూపకల్పన చెందాయని అన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే లాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు మాట్లాడుతూ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వచ్చిందని ప్రజలకు మరింత సేవలందించేందుకు వీలు దొరుకుతుం దని పేర్కొన్నారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ లీగల్ పెండెం వాణి , షీ టీం ఎస్ఐ నీలిమ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రినిటీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

### -ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



**చౌటుప్పల్ జులై 27(నినాదం న్యూస్):**
మున్సిపాలిటీలోని త్రినీటి పాఠశాలలో బోనాల పండుగను శనివారం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని త్రినీటి విద్యాసంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు ప్రారంభించారు. చిన్నారులు వేసిన అమ్మవారి పోతరాజుల వేషాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నృత్యాలు చేస్తూ, బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, ఆషాడ మాసంలో జరిగే బోనాల ఉత్సవాలు పూర్వకాలం వర్షాకాలం ఆరంభంలో వచ్చే కలరా అతిసారం తదితర వ్యాధులు ప్రబలకుండా వేపకు, పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. ఇలాంటి పండుగలు పాఠశాలలో జరపడంతో విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే వాళ్లం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రథమ పౌరురాలు, గాంధీ గ్లోబల్ మండల ప్రెసిడెంట్ వెన్ రెడ్డి సంధ్య, కౌన్సిలర్లు కాసర్ల మంజుల, బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, అంతటి విజయలక్ష్మి బాలరాజు, పోలోజు శ్రీధర్ బాబు, రామాలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



**చింతపల్లి, జూలై 27 (నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మికతను చోటుచేసుకుందని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరాములు, తాసిల్దార్ విజయకుమార్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కుంభం పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక మాజీ సర్పంచి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, కమిటీ సభ్యులు తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.


## డెంగీతో హెూంగార్డు మృతి.....

**హుజూర్ నగర్, జూలై 27(నినాదం న్యూస్):**



హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు జానీ డెంగీ తో మృతి చెందారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన హెూంగార్డు జానీ గత కొంతకాలంగా డెంగీ జ్వరంతో బాధపడుతూ రక్త కణాలు తగ్గడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ ఉన్నతాధికారులు, హెూంగార్డులు, గ్రామస్తులు దిగ్భ్రాంతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## నిరుపేద వృద్ధుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



**కాటారం జూలై 27 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు కంటి సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మంది ఈ క్యాంపుకు రావడం జరిగిందని సోమవారం రోజున సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. మా జీవితాల్లో వెలుగు నింపుతున్న జయశంకర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వృద్ధులు. ఈ కార్యక్రమానికి కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్ డాక్టర్ సహాయకులు షంషేర్ బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్ తదితర సభ్యులు పాల్గొన్నారు

## లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం పై జడ్‌పిపిఎస్ఎస్ తాళ్ల పూసపల్లి విద్యార్థులకు అవగాహన సదస్సు

### -ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, తిరుపతి

**కేసముద్రం జూలై 27,(నినాదం న్యూస్):**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ల పూసపల్లి ని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహబూబాబాద్ యు.తిరుపతి గారు పాఠశాలని సందర్శించారు . లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. సమాజం తో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చైల్డ్ అబ్యూస్ ఇతరత్రా వాటి గురించి చక్కని అవగాహన కల్పించారు, ఎటువంటి సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు, సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఎస్సై మురళీధర్, మరియు పాఠశాల సిబ్బంది మరియు మహబూబాబాద్ న్యాయస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ఒకటవ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 27 (నినాదం న్యూస్):**
పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకర్ అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా సానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఒకటవ డివిజన్ లోని పెగడపల్లి, ముచ్చర్ల, పలివేల్పుల, విజయ లక్ష్మి కాలనీ, తో పాటు కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి తన సూచనలు చేశారు. శానిటేషన్ పరిశీలన లో భాగం గా విధి నిర్వహణ లో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్ లు ఇద్దరు జవాన్ లకు షోకాజ్ నోటీసు లు జారీ చేయాలని కమీషనర్ సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించి హాజరు వేసిన సిబ్బంది వారే అని నిర్ధారణ జరిపి గత రెండు రోజులుగా పారిశుధ్య సిబ్బంది నిర్వహించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు వేసిన సిబ్బంది ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారో ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ముచ్చర్ల ప్రాంతం లో అర్బన్ మలేరియా సిబ్బంది నిర్వహించే రోజు వారి పనులను బయల జిస్ట్ ను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులు ఏమని అడిగిన నేపద్యం లో దీర్ఘ కాలం నిల్వ గల నీటిలో దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పనలో భాగం గా ఇళ్లలోని కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్ప లలో నీరు, నిల్వకుండా సూచనలు చేయడం జరుగుతుందని ఒకవేళ ఏదైనా పాజిటివ్ కేసు నమోదైతే సంబంధిత ప్రాంతంలో గ్యాంగ్ వర్క్ పనులు నిర్వహించి యుద్ధ ప్రాతిపాదికన లార్వాలను అరికట్టడం జరుగుతుందని, దోమలు వృద్ధి చెందకుండా ఉండడానికి మలాథియాన్ ను స్ప్రే చేస్తామని, ఫ్యాగింగ్ చర్యలు చేపట్టి దోమలు వృద్ధి చెందకుండా తెలియజేశారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్ల పైన గుంతలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన క్రమం లో సిబ్బంది షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. నీరు ఎలా శుద్ధీకరణ జరుగుతుంది అనే అంశాన్ని ఇన్చార్జి ఎస్ ఈ ని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ రాజయ్య, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, బయలజీస్ట్ మాధవ రెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏఈలు దొడ్డి పాటి హరికుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్లు స్రవంతి, భాషా నాయక్, హెల్త్ అసిస్టెంట్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### - జడ శ్రీనివాస్ యాదవ్



**హుజూర్ నగర్, జూలై 27(నినాదం న్యూస్):**
ఈ నెల 29 న జరగనున్న ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం హుజూర్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటియుసి మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 29వ తారీఖున కోదాడ లోని ఏఐటీఈసి కార్యాలయంలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంలో ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, తంబు సిస్టము తొలగించి పాత పద్ధతి లో భవన నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయలు పింఛను సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసి అర్హులైన పేద ,మధ్య తరగతి కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లు ఇళ్ల స్థలాలలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జట్టి ప్రసాద్, దగ్గుపాటి సత్యానందం, బెజ్జం రమేష్, బాణావత్ సైదులు, జక్కుల మల్లయ్య,ముడుసు పాపారావు, ములకలపల్లి నరసింహారావు, జక్కుల రమణ, బెజ్జం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**కాటారం జూలై 27 నినాదం న్యూస్ :**



కాటారం మండల్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం శుక్రవారం ఎన్నుకున్నారు అయ్యప్ప కళ్యాణ మండపంలో అసోసియేషన్ సభ్యులు సమావేశామైనారు. అసోసి యేషన్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కవ్వాల శేఖర్. గౌరవ అధ్యక్షుడిగా బొమ్మ సమ్మిరెడ్డి ఉపాధ్యక్షుడు కొత్త రాజేందర్ అల్లాడి చంద్రమోహన్. ప్రధాన కార్యదర్శిగా జక్కుల అజయ్ కుమార్ కార్యదర్శిగా తోట కోటేశ్వర్ పటేల్. దోమ భాస్కర్ కోశాధికారిగా బచ్చు ప్రభాకర్. ప్రచార కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ్ ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కవ్వాల శేఖర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు అలాగే సంఘం అభివృద్ధి కోసం అన్ని విధాల పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు గట్టు సమ్మయ్య పటేల్.గట్టు రమేష్ చీర్ల భాను రెడ్డి సభ్యులంతా నూతన కారావర్గాన్ని సన్మానించారు

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి మాత్రమే

**కోదాడ,జూలై 28(నినాదం న్యూస్):**



పది సంవత్సరాల్లో టీఆర్ఎస్, పార్టీలు ఆడినటువంటి అంకెల గారడి ఆటను ఇప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఆడుతుందని బిజెపి పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నినాదంతో... మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టినటువంటి 6 గ్యారంటీలు మరియు తెలంగాణ బడ్జెట్ ను గాడిదగుడ్డు బడ్జెట్గా అభివర్ణించారు. గురువారం ప్రవేశ పెట్టి నటువంటి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను ఆయన ఓ ఫ్రాడ్ బడ్జెట్ గా అభివర్ణించారు. ఆర్థికమంత్రి చదివింది ఆర్థిక బడ్జెట్నా లేక అప్పుల పత్రమో క్లారిటీ లేదన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు తగిన నిధుల ఊసు లేదని, బడ్జెట్ కేటా యింపులకు ఆదాయం ఎక్కడి నుండి వస్తుందో లెక్కా పత్రంలేదన్నారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసే పరిస్థితి లేదని, రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి రుణమాఫీ డిఫాల్టర్ల జాబితా నుండి తొలగిస్తారో లేదోస్పష్టత లేదన్నారు. .రైతు భరోసా, రూ.500 బోనస్, పంట నష్ట పరిహారం నిధులను ఈ ఏడాది చెల్లిస్తారా? లేదో చెప్పలేదని, 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే, 39 లక్షల మందికే గ్యాస్ సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలన్నారు. 50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. 12 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చి 31 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మొత్తంగా తెలంగాణ బడ్జెట్ లో రాష్ట్ర ప్రజలకు మిగిలింది గాడిద గుడ్డే అని తెలంగాణ ప్రజానీకం మొత్తం గమనిస్తుందని, కెసిఆర్ కు పట్టిన గతే ఈ రేవంత్ సర్కార్ కూడా పడుతుందనన్నారు.

## బాలికలు విద్యలో రాణిస్తూ లక్ష్యాన్ని చేరుకోవాలి...!

**చౌటుప్పల్ జులై 27( నినాదం న్యూస్)**
బాలికలు విద్యలోనే కాక అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ హర్ష అన్నారు. జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ అద్వర్యములో చౌటుప్పల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా క్రీడా వస్తువులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవనితో కలిసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష మాట్లాడుతూ.. బాలికలు అని రంగాలలో ముందు వుండాలని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాలికలు విద్యలో రాణిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో కేజీబీవీ స్పెషలాఫీసర్ కంది భవాని, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ హర్ష , భార్గవి,మనీషా, సుమలత,పుష్ప,పాఠశాల విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊర పండగ ఔన్నత్యాన్ని చాటేలా బోనాల పాట

### -బోనాల పాటను ఆవిష్కరించిన సర్వ సమాజ్ కమిటీ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం న్యూస్) :**
ఊర పండగ ఔన్నత్యాన్ని, ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా ఊర పండగ పాటను కర్క రమేష్ రచించి పాడడం అభినందనీయని సర్వసమాజ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సిర్నపల్లి గడిలో ఊర పండగ ఊరంతా పండగ అనే ఆడియో పాటను శనివారం సిర్నాపల్లి గడిలో సర్వసమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో- కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోశాధికారి పట్వారి కిషన్, నాయకులు బాలకిషన్, స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, కళాకారులు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు సిర్నాపల్లి సంస్థానాధిషురాలు శీలం జానకీ బాయి ప్రజలను ప్లేగు వ్యాధి, గత్తర నుంచి కాపాడేందుకు ప్రజల సహకారంతో పండగను నిర్వహించడం జరిగిందని, ఊర పండగ చరిత్రను అందరికీ అర్థమయ్యే రీతిలో పాటను రచించి పాడిన కర్క రమేష్ కు సర్వ సమాజ్, నిజామాబాద్ ప్రజల పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పండగ విశిష్టతను అమ్మవార్ల ప్రాముఖ్యతను తెలుపుతూ, ఈ పాటను రక్తి కట్టించడం జరిగిందన్నారు. ఈ పాటలో రమేష్ తో పాటు మహేందర్, చిట్టి బాబు, సాయిలు, గణేష్, గోపాల్ చక్కటి సహకారం అందించారన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరూ విని ఊర పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో. కన్వీనర్ ఆదే ప్రవీణ్ మాట్లాడుతూ ఇందూరు ఊర పండగ పాటను చక్కగా పాడి, ప్రజలందరికీ పండగ గొప్ప తనాన్ని తెలిసేలా చూపిస్తూ, అమ్మవార్లను కొలుస్తూ పాట రాయడం బాగుందని అన్నారు. ఈ పాట తో ఇందూరు ఊర పండగ వైభవం మరింత పెరిగేలా ఈ పాట చేసిందని అన్నారు. పాట రచయిత,గాయకులు కర్క రమేష్ మాట్లాడుతూ ఊర పండగ అనగానే ముందుగా గుర్తొచ్చేది బోనాలని, లష్కర్ బోనాల తర్వాత నిజామాబాద్ ఊర పండగకు అంతటి ప్రాచుర్యం ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు చాలా పాటలు రాశానని, ఊర పండుగ సందర్భంగా నిజామాబాద్ ఊర పండగ పాటను రాయాలని నిర్ణయం తీసుకున్నప్పుడు మొదట సర్వ సమాజ్ బంటు రాజేశ్వర్, రామ్మూర్తి గంగాధర్, ఆది ప్రవీణ్ లను సంప్రదించగా అందరినీ ఒప్పించి పాటను రాసే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఈ పాటను రాసి పాడడం అమ్మవార్ల దీవెనతోనే జరిగిందన్నారు. సర్వసమాజ్ కమిటీ ఈ పాటకు సపోర్ట్ చేయడం తో రెండు రోజులలో ఈ పాటను రికార్డు చేయడం జరిగిందన్నారు. ఊర పండగ విశిష్టతను శివసత్తులు, పోతరాజులు, డప్పు వాయిద్యాలు, బోనాలు, సిర్నపల్లి గడి, తొట్లేలా తయారీని అందరికీ అర్థమయ్యే రీతిలో రచించడం జరిగిందని అన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరు ఆదరించి అక్కున చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్ మంజూరుపై ఎంపీ హర్షం

### -కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ

### -ఎంపీకి ధన్యవాదములు తెలిపిన వీఎంసీ కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలుపెట్టారు. గత రెండు నెలల క్రితం వీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురిని కలిసి నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకై సహకరించాలని కోరడంతో ఆ వెంటనే అదనపు సెక్షన్ మంజూరికై అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కోరిన సంగతి తెలిసిందే. దీంతో మంత్రి, కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకు ఇటీవల అనుమతి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంబంధిత విద్యాలయ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి , అడ్మిషన్ల ప్రక్రియని మొదలుపెట్టారు. అడ్మిషన్ల కొరకు మొత్తం 132 దరఖాస్తులు స్వీకరించామని, కేంద్రీయ విద్యాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా , ఈనెల 22 వ తేదీన లాటరీ పద్ధతిన అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతుందని, మరో వారం రోజుల్లో తరగతులు ప్రారంభమవుతాయని విద్యాలయ అధికారులు వెల్లడించారు. కాగా ప్రపోసల్స్ పంపడంలో ఆలస్యమైనప్పటికీ , అదనపు సెక్షన్ మంజూరుకు సహకరించినందుకు వీఎంసీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, గౌతమి, జమున, సంధ్యారాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెల్ప్ డెస్క్ లపై అవగాహన



**జగిత్యాల,జులై 27(నినాదం న్యూస్ ):** జిల్లాలోని కస్తూరిభా గాంధి విద్యాలయంలో మహిళా సాధికారత టీం వారు 100 డేస్ స్పెషల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. మొదటగా బేటి బచావో బేటి పడావో పథకం గురించి, మహిళా హక్కుల గురించి సాధికారత గురించి వివరించారు.బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి, సేఫ్ టచ్ గురించి, బేటి బచావో బేటి కూడా స్కీం గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి తెలిపారు. సెల్ ఫోన్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి, పిల్లలలో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ గౌతమి, ఉపాధ్యాయులు,సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, మహిళ సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని ,టీమ్ మెంబర్స్ గౌతమి, స్వప్న విద్యార్థిని విద్యార్థులను పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అన్ని అబద్ధాలే

### -బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్):** తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అబద్ధాలే అని కళ్లుండి కూడా చూడలేని కబోధులుగా మారారని బీ ఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ విమర్శించారు. మేడి గడ్డలో ఒక పిల్లర్ కుంగి పోతే దానిని భూతద్దంలో పెట్టి చూపిస్తూ మొత్తం కాలేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని అసత్య ప్రచారాలతో వాటిని నిజం చేయాలని చూశారని ఈరోజు నీటిని చూసి అవన్నీ అబద్ధాలేనని నిండు కుండాల ఉన్న నీళ్ళే సాక్ష్యం చెబుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కేసీఆర్ను బద్నం చేయాలని ఆలోచనతో కాళేశ్వరం లో లోపాలు ఉన్నాయని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రాజకీయ ప్రయోజనాల తప్ప రైతుల ప్రయోజనాలు పట్టవని అందుకే ఓవైపు రైతుల పంట పొలాలు ఎందుతున్న ప్రాజెక్టులో నీరు ఎత్తిపోయడం లేదని ధ్వజమెత్తారు. మిడ్ మనేరు లోయర్ మానేరు జలాశయలు నీరు లేక డెడ్ స్టోరేజికి చేరుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం భేషజాలకు పోయి నీటిని వదలడం లేదని అన్నారు. ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని సుడా చైర్మన్ ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం వృధా అయ్యిందని విమర్శిస్తున్నారని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగడానికి కారణం కేసీఆర్ అని అంటున్న సూడా చైర్మన్ వ్యాఖ్యలకు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. పదవులు రాగానే అడ్డగోలుగా విమర్శలు చేస్తే సరిపోదని కొంత విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు సుడా చైర్మన్ కేవలం రాజకీయాల కోసం కేటీఆర్ పర్యటనను విమర్శించారని అన్నారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి సుడా చైర్మన్ కు లేదని తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిత్యం రాజకీయాలే తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టవని అన్నారు.

## పట్టుబడిన మద్యం సీసాల ధ్వంసం

### -6 లక్షల విలువ చేసే 2019.57 లీటర్ల మద్యం సీసాలు ధ్వంసం



**జగిత్యాల:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ పరిధిలో ఉన్న ధర్మపురి, వెల్గటూర్, గొల్లపల్లి, పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 108 కేసులలో సుమారు 6 లక్షల విలువ గల 2019. 57 లీటర్ల మద్యం ను రోడ్ రోలర్ తో ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, ధర్మపురి సిఐ రామ్ నర్సింహా రెడ్డి, ఎక్సైజ్ మహేంద్ర సింగ్, ఎస్సైలు సతీశ్, ఉమ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం..

### -33% రిజర్వేషన్లు అమలు చేయాలి, సమాన పనికి సమాన వేదన ఇవ్వాలి

### -ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి




**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్):** మహిళల్ని కేవలం ఓటర్లుగా వాడుకుంటూ, మహిళా హక్కుల్ని అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నారని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యావతి అన్నారు. కరీంనగర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో ప్రారంభం అయినా ఐద్వా రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో . పుణ్యావతి మాట్లాడుతూ, బేటి బచావో అని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ, కుర్చీ బచావో అదేవిధంగా బడ్జెట్ పెట్టుకున్నారని ఎద్దేవ చేశారు. కేంద్ర బడ్జెట్లో మహిళలని పూర్తిగా విస్మరించారని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై అత్యాచారాలు వివక్షత అత్యధికంగా ఉందని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళల్ని వివస్త్రాలు చేసి ఊరేగించిన నరేంద్ర మోడీ పెదవి విప్పకపోవడం సిగ్గు చేటు అన్నారు.మహిళలు వంటింట్లో ఉండాలని, నిరుద్యోగులు పకోడీ సమోసా బండిలు పెట్టుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్న అమిత్ షా, బిజెపి మంత్రులు ఎందుకు పకోడీ బండిలు పెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2024- 25 సంవత్సరాలకు ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారని అన్నారు. పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసిన అమలకు నోచుకోకపోవడం చూస్తే మహిళల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందని అన్నారు. ఉన్న చట్టాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని, పనిచేసే చోట లైంగిక వేధింపులు, గృహహింస,వరకట్న వేధింపులు అరికట్టాలని, భ్రూణ హత్యలను నివారించి ఆడపిల్లలను ఎదగనివ్వాలని అన్నారు. ఈ సమావేశంలో 5వ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.జ్యోతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షులు ఆర్.అరుణ జ్యోతి,ఉపాధ్యక్షులు ఆశలత, మాచర్ల భారతి, సహాయ కార్యదర్శిలు పాలడుగు ప్రభావతి, . రత్నమాల, కే.గీతారాణి, మద్దెల వినోద,నాగలక్ష్మి,. అనురాధ,శశికళ, అహల్య,ఏ .మహేశ్వరి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి ఉపాధ్యక్షులు ద్యావ అన్నపూర్ణ, దేవేంద్ర, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీయే తన కుటుంబం

- పార్టీ కోసమే కష్టపడి పనిచేస్తున్న బీసీ నేత ఇంగిలే రామారావు
- రాములోరి ఆశీస్సులతో మార్కెట్ వైస్ చైర్మన్ బరిలోకి
- ప్రణవ్ దీవెనలతో, పొన్నం ఆశీస్సుల తో రంగంలోకి రామారావు.
- కష్టపడ్డ బీసీ నేతను పార్టీ అధిష్టానం గుర్తించే నా.?





**జమ్మికుంట, జులై 27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీయే తన కుటుంబం గా 22 సంవత్సరాల నుండి పార్టీ కోసం తన సేవలను అందిస్తూ మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలే రామారావు. బిసి ఆరె కులంలో జన్మించి తనకు రాజకీయం చేయాలని ఆలోచన వచ్చినప్పటినుండి దాదాపు 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆ పార్టీ కొరకే అహర్నిశలు కష్టపడుతూ పార్టీ ఆదేశాలను ఎప్పటి కప్పుడు అమలు పరుస్తూ కరడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ముద్ర వేసుకొని నాటి నుండి నేటి వరకు పార్టీ కొరకు పనిచేస్తున్న బీసీ నేత ఇంగిలే రామారావు. 22 సంవత్సరాలు గా పార్టీ అభివృద్ధి కొరకు సామాన్య కార్యకర్త నుండి గ్రామ శాఖ అధ్యక్షుడిగా యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాల్లో పని చేస్తూ పార్టీని అభివృద్ధి పరుస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పనిచేస్తూ వచ్చాడు. గతంలో ఇల్లంతకుంట దేవస్థానం ధర్మకర్తగా అవకాశం కల్పించి వెంటనే పేరు తొలగించిన నిరాశ చెందకుండా పార్టీలో బంగారు భవిష్యత్తు ఉంటుందని నమ్మి పార్టీ కొరకే పని చేస్తూ వచ్చాడు. హుజురాబాద్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నాయకులు తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించి ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన గొప్ప బీసీ సైనికుడు ఇంగిలే రామారావు. అనంతరం జరిగిన పరిణామాలలో పార్టీలో వర్గ విభేదాలు ఉన్నప్పటికీ ఎవర్ని నొప్పించకుండా అందరూ తనవారే అనుకుంటూ ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతూ వచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తల్లో నిజాయితీపరుడైన కార్యకర్త ఎవరైనా ఉన్నారంటే అది ఇంగిలే రామారావు ఒక్కడే. అధిష్టానం మదిలో కూడా రామారావు కు మంచి పేరు సంపాదించుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సూచనల మేరకు ఆయన ఆదేశాలను పాటిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల మధ్యకు తీసుకుపోవడంలో రామారావు సఫలీకృతుడయ్యాడు. ఇప్పటివరకు పార్టీలో ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన రామారావు ప్రస్తుతం కరీంనగర్ జిల్లా బీసీ ఆరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూ బీసీల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తన కార్యకలాపాలను విస్తరిస్తున్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడ్డ కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తానన్న మాటలతో పార్టీని నమ్ముకొని ఇన్ని రోజులు పని చేసిన తనకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని రామారావు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పదవికి తను అర్హుడనని తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానానికి వినతిపత్రం సమర్పించి న్యాయం చేయాలని ఒక బీసీ బిడ్డగా ఈ పదవికి న్యాయం చేస్తానని ఆయన పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు వస్తుందని అదే ఆశతో ఇన్ని రోజులు ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చుకొని పార్టీ కోసం పనిచేశామని ఇప్పటికీ పార్టీ కోసమే పని చేస్తామని అధిష్టానం ఆశీస్సులతో తనకు పదవి తక్కుతుందని ఆశ పడుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి



**జమ్మికుంట, జూలై 27 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలం భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన శనివారం ఇల్లందకుంటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ప్రసాద్ మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ప్రసాద్ దుయ్యబట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు పనిచేయాలని రాపర్తి ప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి శ్రేణులు సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూనే ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని కరుణాకర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి పైసల పంచాయితీలకు కౌశిక్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నాడని బింగి కర్ణాకర్ ఆరోపించారు. కొత్తగా ఏర్పడ్డ ఇల్లందకుంట మండలంలో ఇప్పటివరకు ప్రభుత్వ సొంత కార్యాలయాలు లేకపోవడం దురదృష్టకరామని అన్నారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి చర్చించడం జరిగింది. ప్రధాన సమస్యలపై ఉద్యమించాలని మండల కమిటీ తీర్మానించడం జరిగింది. మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీలు అంటూ అరచేతులలో వైకుంఠం చూపెట్టారని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు శూన్య హస్తాన్ని చూపెడుతున్నారని ఆయన ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠ చెబుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్,మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,మండల సంస్థాగత ఇన్చార్జి బింగి కరుణాకర్, అంత%శీ% ఎల్లారెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి షఫీ ఖాన్, తాళ్ల లావణ్య, కందాల రాజేందర్, తడిగొప్పల రమేశ్,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు,రమణాచారి,కొత్త శ్రీనివాస్,భక్కతట్ల రాజన్న,నూనె శివ, ఇరువాల రమేశ్ పాల్గొన్నారు

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



**జగిత్యాల,జూలై 27(నినాదం న్యూస్ ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులకు సూచించారు.శనివారం జగిత్యాల ప్రాంతములోని కొత్త వాడ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామని, దానికనుగుణంగా నిధులు కేటాయించామని తెలిపారు.ఎంతవరకు పనులు పూర్తి చేశారని త్వరగా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, స్థానికంగా ఉండే సిబ్బంది అంతా పనులు పూర్తిచేసేలా సహకరించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలని సూచించారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను తీసుకొని విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల వసతులను కల్పిస్తుందని అన్నారు తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ పనులను నాణ్యతతో చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య , ఏ ఈ శరన్ తేజ,పాఠశాల ఉపాధ్యాయులు,నాయకులు కూతురు శేఖర్ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు



**జమ్మికుంట, జూలై 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల వేడుకలు జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండ పై ప్రమిదలతో బోనాలు తయారు చేసి సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిలు అమ్మవారికి బోనం సమర్పించారు...పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు,డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గా మాత చిత్రపటానికి పూల మాల వేసి పూజలు చేశారు..అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు.బోనాల ఉత్సవాలు పల్లెల్లోనే కాకుండా, విదేశాల్లో సైతం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు.. మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని పేర్కొన్నారు.మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్తతరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు వివిధ బోనాల పాటలకు డ్యాన్సులు చేసి విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,వైస్ ప్రిన్సిపాల్ తాబ్సుమ్,ఉపాధ్యాయులు పద్మ, శ్రీవేని,సుమలత,స్వరూప,భవాని,కవిత,లావణ్య, రజిత,ఉదయ శ్రీ, హసీన,సురేష్,రాజశేఖర్,దేవరాజ్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పారమిత స్కూల్‌లో బోనాల పండుగ సంబరాలు



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్):** స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాడ మాస బోనోత్సవాల్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ టియస్ వి. రమణ అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు చప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులని మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు హన్మంతరావు అమ్మవారి స్తోత్రాన్ని ఆలపించి,ఆషాడమాస బోనాల చరిత్ర విశిష్టత ను గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు,ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు పాఠశాల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, రమణ, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు భవాని, సరిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



**మల్యాల, జులై 27 (నినాదం న్యూస్):** బిజెపి జాతీయ కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మల్యాల మండల బిజెపి నాయకులు శనివారం కరీంనగర్ లో కలిశారు. ఈ సందర్భంగా మల్యాల పట్టణ వాసుల ప్రధాన సమస్య అయిన జగ్గని ఒర్రె ప్రక్షాళన, సర్వాపూర్ నుండి కొండగట్టు శివారులోని ఐదు కానాల మోరి వరకు రోడ్డు నిర్మాణం, మానాల నుండి మ్యాడంపెల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ తెలిపారు.

## స్థానిక సంస్థల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచాలి

### -నగరపాలక సంస్థలో మూడు డివిజన్లలో ఎస్టీలకు సీట్లు కేటాయించాలి

### -రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా అధ్యక్షులు కుతాడి శివరాజ్



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్ ):** కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో స్థానిక సంస్థల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచాలి. కరీంనగర్ నగరపాలక సంస్థలో మూడు డివిజన్లలో ఎస్టీలకు సీట్లు కేటాయించాలనీ రిపబ్లిక్ పార్టీ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కూతడి శివరాజ్ జిల్లా కలెక్టర్ ను కలసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, కరీంనగర్ అర్బన్ మండలాలను కలుపుకొని ఉన్న పరిధిలో స్థానిక సంస్థల్లో ఎస్టీలకు మూడు సర్పంచ్ సీట్లు కేటాయించాలి. మూడు ఎంపీటీసీ సీట్లు కేటాయించాలి. ఒక జడ్పీటీసీ సీటు కేటాయించాలి. కరీంనగర్ నగరపాలక సంస్థలో ఒక్క డివిజన్లో మాత్రమే ఎస్టీ అభ్యర్థికి కేటాయించారు. మూడు డివిజన్లలో ఎస్టీ అభ్యర్థులకు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నందున రిజర్వేషన్లు సవరణ చేసి గిరిజనులకు స్థానిక ఎన్నికల్లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, గిరిజనులకు తక్కువ సంఖ్యలో చూయించినందువల్ల గిరిజనులకు రిజర్వేషన్లు పొందలేకపోతున్నారు, కావున తమరు వెంటనే విచారణ చేయించి గిరిజనులకు సరైన న్యాయం చేయాలని పైన తెలిపిన 10 శాతం రిజర్వేషన్లు కరీంనగర్ నియోజకవర్గంలో అమలు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినారు.

## రెనే హాస్పిటల్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సిపిఆర్ క్యాంపు

**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్ ):** భారత దేశ మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ప్రో.డా.అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని కమిషనర్ అఫ్ మెడికల్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి.కర్ణన్ ఆదేశాల మేరకు నేడు సిరిసిల్ల కలక్టరేట్ ఆడిటోరియంలో పునర్జన్మ అనే పేరుపై ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని రెనే హాస్పిటల్, కరీంనగర్ సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎం.వసంత రావు, హాజరైనారు. రెనే హాస్పిటల్ క్రిటికల్ కేర్ వైద్యులు డా.లతీష్ రెడ్డి సిపిఆర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు ఎలా కాపాడాలి అన్న అంశం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వారి సిబ్బంది వ్యక్తిగతంగా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ సిపిఆర్ శిక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రతి ఒక్కరూ ఇంకొకరి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు, సిరిసిల్ల జిల్లా నూతన వైద్యాధికారిగా భాధ్యతలు తీసుకున్న డా.వసంత రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య శాఖ సహకారంతో నిర్వహిస్తామని అన్నారు, ప్రభుత్వ ఉద్యోగులకు గుండెకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ అరవింద్ రావు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్, బయోమెడికల్ సిబ్బంది ప్రఫుల్, ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉలవలతో ఈ సమస్యలన్నీ పరార్.!

**మన చుట్టూ లభించే కాయలు, విత్తనాల ప్రయోజనాల గురించి మనకు పూర్తిగా తెలియదు. వాటి ప్రయోజనాలు, సరైన ఉపయోగ పద్ధతి తెలుసుకుని ఉపయోగిస్తే మాత్రం తీవ్రమైన వ్యాధులు, అనారోగ్య సమస్యలకు వాటితో చికిత్స చేయవచ్చు. అన్నింటికంటే, ఆయుర్వేదంలో చెట్లు, మొక్కలు, ఆకులు, వాటి పండ్లు, విత్తనాలు మొదలైనవి అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేసేవి ఉన్నాయి. అటువంటి ధాన్యాలలో ఒకటి ఉలవలు. ఈ రోజు మనం ఈ ఉలవల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..**



ఉలవలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడంతో పాటు శక్తిని అందిస్తాయి. అందువల్ల వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. పెరిగే పిల్లలకు ఉలవలు తినిపిస్తే చాలా మంచిది. ఇవి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలో సహాయపడ˘తాయి. వారిని బలంగా ఉంచుతాయి. కిడ్నీ సమస్యలను నివారించడంలో ఉలవలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. వీటిలోని పోషకాలు కిడ్నీ రాళ్లు ఏర్పడకుండా కాపాడతాయి. స్థూలకాయాన్ని తగ్గించడంలో ఉలవలు ఉపయోగపడతాయి. ఉలవలు శరీరం నుండి రాళ్లను తొలగించడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో చాలా సహాయపడుతుంది. పెరిగిన కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది. ఉలవలు క్రమం తప్పకుండా తీసుకుంటే.. ఆశ్చర్యకరమైన ప్రయోజనాలు శరీరంపై కనిపిస్తాయి. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని బలపరుస్తుంది. ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తరచూ ఎక్కిళ్లు వస్తుంటే ఉలవలు తీసుకోవడం చాలా మంచిది. ఉలవలు తినడం ద్వారా ఎక్కిళ్లు రాకుండా ఉంటాయి. బరువు ఎక్కువగా ఉన్నవారు ఉలవలు తింటే చాలా మంచిది. వీటిలోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంచుతుంది. ఉలవలు శరీరంలోని రాళ్లపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఇది శరీరంలోని ఏ భాగానైనా రాళ్లు ఏర్పడితే తొలగిస్తుంది. దీని వాడకంతో చక్కెర స్థాయి కూడా చాలా వరకు నియంత్రించబడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పెరిగిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి పనిచేస్తుంది. బరువు తగ్గడంలో కూడా ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. యువత, మహిళలు, వృద్ధులు, పిల్లలు సులభంగా ఉపయోగించగల ఆహార ఔషధం ఇది. ఉలవలతో శరీరంపై ఎటువంటి దుష్ప్రభావాలు, సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆహారంగా అనేక విధాలుగా కూడా ఉపయోగించవచ్చు. ఉలవల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కండరాల కదలికల్ని మెరుగుపరుస్తుంది. తద్వారా మలం సాఫీగా వచ్చేలా చేసి మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా ట్రై చేయండి. రక్తనాళాల్లో పేరుకుపోయిన చెడు కొవ్వులను కరిగించడంలో ఉలవలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. తద్వారా గుండెకు రక్తసరఫరా మెరుగుపర్చి హృదయ సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి. జ్వరంతో పాటు ఆయాసం, దగ్గు వంటి సమస్యలు ఉన్నవారు ఉలవల కషాయం తాగడం మంచిది. ఈ కషాయం జ్వరం, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తుంది.

# కిడ్నీల్లో రాళ్లు .! రాకూడదంటే ఇవి తినాల్సిందే.!

నడుము కీలులో నొప్పి, వెన్ను నొప్పి, నడిచేటప్పుడు లేదంటే ఈత కొట్టేటప్పుడు ఎక్కువగా నొప్పి వస్తుందా? మూత్రం సవ్యంగా రాకుండా ఏదైనా అడ్డుపడుతుందా? ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు. ఇది కిడ్నీలో రాళ్లకు సంకేతం కావచ్చు. కిడ్నీలో రాళ్లు పెరగడం ప్రారంభించినప్పుడు చాలా మందిలో నడుం నొప్పి కనిపించదు. అలాగే మూత్రవిసర్జనలో కూడా ప్రత్యేకించి ఎటువంటి సమస్య ఉండదు. వెన్నునొప్పి వచ్చినా చాలా మంది దాన్ని ఆర్థరైటిస్ నొప్పిగా భావించి, విస్మరిస్తుంటారు. కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించినప్పుడు, శస్త్రచికిత్సతోపాటు కొన్ని సందర్భాల్లో మందుల ద్వారా కూడా నయం చేస్తారు. ఈ రోజుల్లో కిడ్నీలో రాళ్లు ఎక్కువవుతున్నాయి. జంక్ ఫుడ్, ఆల్కహాల్ మరియు ప్రొటీన్ లేదా క్యాల్షియం ఎక్కువగా తీసుకోవడం వల్ల లక్షణాలను అర్థం చేసుకోకపోవడం దీనికి ఒక కారణం. అదనంగా, విటమిన్లు లేకపోవడం వల్ల రాళ్ళు ఏర్పడతాయని నిపుణులు అంటున్నారు. నేటి కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్, ఆల్కహాల్, ప్రొటీన్, క్యాల్షియం ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతుంటాయి. అంతేకాకుండా విటమిన్లు లేకపోవడం వల్ల కూడా రాళ్ళు ఏర్పడతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో రాళ్లను నివారించడానికి విటమిన్-బి6 లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ



విటమిన్ లోపాన్ని కేవలం కొన్ని ఆహారాలతోనే భర్తీ చేయవచ్చు. ఈ ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో ఉంచుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లను నివారించవచ్చు పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండులో విటమిన్-బి6 తగిన స్థాయిలో ఉంటుంది. కాబట్టి కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఉండాలంటే ప్రతిరోజూ అరటిపండు తినాలని నిపుణులు సూచిస్తున్నారు. సీఫుడ్ లేదా చేపలు విటమిన్-బి6కి మంచి వనరులు. మీ రోజువారీ ఆహారంలో చేపలను ఉంచడం వల్ల శరీరంలో విటమిన్ B6 స్థాయి పెరుగుతుంది. కిడ్నీలో రాళ్లు రాకుండా ఉండాలంటే సాల్మన్, ట్యూనా చేపలను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.



**శరీరంలో విటమిన్ B6 లోపాన్ని తీర్చడానికి బంగాళాదుంపలను కూడా తినవచ్చు. ఇందులో విటమిన్-బి6, విటమిన్-సి, పొటాషియం, కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో ఉంటాయి. అవి ఆరోగ్యానికి చాలా అవసరం. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు బంగాళదుంపలను ఎక్కువగా తినకూడదు.**

# ముల్లంగి ఆకులతో లాభాలు తెలిస్తే..



ముల్లంగి దుంప కంటే.. దాని ఆకుల్లోనే ప్రయోజనాలు పుష్కలంగా ఉన్నాయంటున్నారు నిపుణులు. ముల్లంగి ఆకులను పోషకాల పవర్?హౌజ్ అంటారు. ఇందులో చాలా రకాలు పోషకాలు ఉన్నాయి.ముఖ్యంగా విటమిన్? సి, విటమిన్? కె, ఐరన్?, మెగ్నీషియం, కాల్షియం, ఫోలేట్? వంటి ముఖ్యమైన పోషకాలు ముల్లంగిలో సమృద్ధిగా ఉన్నాయి. రక్తహీనతను నివారించడం నుంచి.. షుగర్?ను కంట్రోల్? చేసేందుకు కావాల్సిన పోషకాలు అన్ని ముల్లంగిలో ఉన్నాయి.


ముల్లంగి ఆకులను తరచూ వంటల్లో వినియోగించటం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. అంతేకాకుండా.. ముల్లంగి ఆకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. అనిమియా కారణంగా బాధపడేవారు.. వారి డైట్?లో ముల్లంగి ఆకులు కచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా చర్మ సంబంధిత వ్యాధులైన దద్దుర్లు, దురదలు, మొటిమలు.. మొదలైన వాటిని నివారిస్తుంది. ఇది స్కర్వీని నివారించడంలో కూడా సహాయపడుతుంది. మధుమేహం బాధితులు ముల్లంగి ఆకులు తప్పనిసరిగా తినాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పోషకాలు శరీరంలోని తెల్లకణాలను పెంచేందుకు పని చేస్తాయి. దీనితో పాటు, ముల్లంగిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయి ప్రభావితం కాదు. ఇవి రక్తంలో చక్కెర శోషణను నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. దీనిలోని ఫైబర్?.. బ్లడ్? షుగర్? లెవల్స్?ను? కంట్రోల్లో ఉంచుతుంది.పైల్స్‌తో బాధపడేవారికి ముల్లంగి ఆకులు ఒక వరం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీని వినియోగం శరీరంలో వేడిని తగ్గిస్తుంది. నిజానికి, ముల్లంగి ఆకుల్లో చాలా తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటాయి. తక్కువ రక్తపోటుతో బాధపడేవారికి ముల్లంగి ఆకులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఎందుకంటే, ఇందులో ఉండే సోడియం రక్తపోటును స్థిరీకరించడానికి తోడ్పడుతుంది. చలికాలంలో సాధారణంగా ఇమ్యూనిటీ తగ్గుతుంది. దీనివల్ల జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు ఎక్కువగా దాడి చేస్తాయి. ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చలికాలంలో ముల్లంగి తినటం వల్ల ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది.

## ఐటీఆర్ ఫైల్ చేసినా
# రీఫండ్ రాలేదా.?
## తనిఖీ చేయండిలా..!




2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు ఫైల్ చేయడానికి గడవు జూలై 31తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నిర్ణీత ఆదాయం దాటిన చాలా మంది ఉద్యోగులు, వ్యాపారులు ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేశారు. ముఖ్యంగా లాస్ట్ డేట్ సమయంలో రద్దీ ఉంటుందనే ఉద్దేశంలో ఇప్పటికే చాలా మంది ఐటీ రిటర్న్లు దాఖలు చేసి రీఫండ్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మంది రీఫండ్ బ్యాంకు ఖాతాలో జమైన కొంత మందికి మాత్రం జమ కాలేదు. అయితే ఐటీ రీఫండ్ పొందాలంటే మీ ఐటీఆర్ తప్పనిసరిగా ఈ-వెరిఫై చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పన్ను చెల్లింపుదారుల ఖాతాలో రీఫండ్ జమ కావడానికి నాలుగు నుంచి ఐదు వారాల సమయం పడుతుంది. అయితే, ఈ వ్యవధిలో రీఫండ్ అందకపోతే పన్ను చెల్లింపుదారు ఐటీఆర్‌లో వ్యత్యాసాలకు సంబంధించిన సమాచారం కోసం తనిఖీ చేయాలి. ఈ నేపథ్యంలో ఐటీఆర్ రీఫండ్ స్టేటస్ తనిఖీ ఎలా చేయాలో? ఓసారి తెలుసుకుందాం.

**ఐటీఆర్ రీఫండ్ తనిఖీ ఇలా..**




మీ ఐటీఆర్ స్టేటస్ తనికీ చేయాలంటే మీ పాన్ నెంబర్ తప్పనిసరిగా మీ ఆధార్‌తో లింక్ చేయబడి ఉండాలి. అలాగే మీ ఐటీఆర్ రసీదు సంఖ్య అవసరం అవుతుంది. ముందుగా ఆదాయపు పన్ను ఈ-ఫైలింగ్ పోర్టల్‌కు ఐటీ రిటర్న్లు ఫైల్ చేసే సమయంలో లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ సహాయంతో లాగిన్ అవ్వాలి.అక్కడ ఈ-ఫైల్ ట్యాబ్‌కు వెళ్లి, ఆపై 'ఆదాయ పన్ను రిటర్న్లు', 'ఫైల్డ్ రిటర్న్లు'పై క్లిక్ చేయాలి.అనంతరం అసెస్‌మెంట్ సంవత్సరం ఎంచుకుని రీఫండ్ స్టేటస్‌ను తనిఖీ చేయవచ్చు.ఎన్ఎస్‌డీఎల్ ద్వారా తనిఖీ ఇలా మీరు ఎన్ఎస్‌డీఎల్ వెబ్‌సైట్‌లో మీ ఐటీఆర్ రీఫండ్ స్థితిని కూడా తనిఖీ చేయవచ్చు. మీరు చేయాల్సిందల్లా మీ పాన్‌ను నమోదు చేసి, అసెస్‌మెంట్ సంవత్సరాన్ని ఎంచుకోవాలి. అనంతరం 'క్యాప్చా కోడ్'ని నమోదు చేసి 'ప్రొసీడ్' బటన్‌పై క్లిక్ చేస్తే మీ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు స్టేటస్ డిస్‌ప్లే అవుతుంది.

## ఆడబిడ్డల కోసం అద్భుతమైన స్కీమ్..
# పెళ్లి నాటికి చేతిలో రూ. 22.5లక్షలు..

నినాదం మార్కెట్



పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారి తల్లిదండ్రులు సరైన ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా ఆదాయాన్ని పొదుపు చేసుకుని, దానిని పెట్టుబడిగా పెట్టడం వల్ల దీర్ఘకాలంలో ఎన్నో లాభాలు కలుగుతాయి.పిల్లల చదువు కోసం, అనుకోని ఖర్చులు ఎదురైనప్పుడు ఇబ్బంది కలగకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో మరింత సమర్థవంతంగా వ్యవహరించాలి. వారి చదువు, పెళ్లి తదితర విషయాలపై శ్రద్ధ వహించాలి. ఆడపిల్లకు పెళ్లి చేయడం ఈ రోజుల్లో మామూలు విషయంలో కాదు. దానికోసం చిన్నప్పటి నుంచే సరైన ప్రణాళితో వెళ్లాలి. ఇందుకోసం అనేక పథకాలు అమలులో ఉన్నాయి. వాటిలో లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ ఐసీ) అందజేస్తున్న కన్యాదాన్ పాలసీ ఒకటి.

**ఎల్ఐసీ కన్యాదాన్..**

ఎల్ఐసీ కన్యాదాస్ పాలసీతో ఆడపిల్లల భవిష్యత్తు పూర్తి భద్రత లభిస్తుంది. నెలకు రూ.3,447 ప్రీమియం చెల్లిస్తూ మెచ్యూరిటీ తర్వాత రూ. 22.50 లక్షలు పొందవచ్చు. దీనివల్ల ఆదాయపు పన్ను ప్రయోజనాలు, రుణ సౌకర్యం, బీమా ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఈ పాలసీని తీసుకోవాలంటే ఆడపిల్ల వయసు ఏడాది నుంచి రూ.పదేళ్ల లోపు ఉండాలి. అలాగే పాప తండ్రి వయసు 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉండాలి.

**పాలసీ కాలవ్యవధి..**

కన్యాదాన్ పాలసీ వ్యవధి 13 నుంచి 25 ఏళ్లు




ఉంటుంది. బీమా ప్రీమియాన్ని నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, సంవత్సరం ప్రాతిపదికన కట్టవచ్చు. సుమారు 25 ఏళ్ల టర్మ్ ప్లాన్‌ని ఎంచుకుంటే 22 ఏళ్ల పాటు ప్రీమియం చెల్లించాలి. పాలసీ మాత్రం 25 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ అవుతుంది. పాలసీని కొనుగోలు చేసిన తర్వాత మూడో సంవత్సరం నుంచి రుణ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. రెండేళ్ల పూర్తయిన తర్వాత పాలసీని సరెండర్ కూడా చేయవచ్చు. ప్రీమియం చెల్లించడానికి గ్రేస్ పీరియడ్ ఉంటుంది. గడువు పూర్తయిన 30 రోజుల గ్రేస్ పీరియడ్‌లో ప్రీమియం చెల్లించవచ్చు.

**పన్ను మినహాయింపు..**

పాలసీని తీసుకోవడం వల్ల పన్ను ప్రయోజనాలు కూడా వర్తిస్తాయి. అవి రెండు విధాలుగా ఉంటాయి. ప్రీమియం చెల్లించిన తర్వాత దానికి 80సీ కింద మినహాయింపు లభిస్తుంది. అలాగే మెచ్యూరిటీ అయిన తర్వాత కూడా సెక్షన్ 10డీ కింద పన్ను రహితంగా పరిగణిస్తారు. పాలసీకి హామీ మొత్తం పరిమితి కనిష్టంగా రూ. 1 లక్ష నుంచి మొదలవుతుంది. గరిష్ట పరిమితి లేదు.

**బీమా కవరేజీ..**

కన్యాదాన్ పాలసీని 25 ఏళ్ల కాలవ్యవధికి తీసుకున్నారంటే రూ. 41,367 వార్షిక ప్రీమియం అవుతుంది. దానిని నెలవారీగా రూ.3,447 చొప్పున 22 ఏళ్లు చెల్లించాలి. అయితే మీకు 25 సంవత్సరాల కాల వ్యవధిలో రూ. 22.5 లక్షల జీవిత బీమా కవరేజీని ఉంటుంది. పాలసీ వ్యవధిలో తండ్రి మరణిస్తే, ఆ తర్వాతి కాలానికి అమ్మాయి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రీమియం మాఫీ చేయడంతో పాటు 25 ఏళ్ల మెచ్యూరిటీ పూర్తయ్యే వరకూ ఏటా రూ.1 లక్ష అందిస్తారు. 25వ సంవత్సరంలో ఒకేసారి మెచ్యూరిటీ మొత్తం ఇస్తారు. ఒకవేళ రోడ్డు ప్రమాదంలో తండ్రి మరణిస్తే నామినీకి అన్ని మరణ ప్రయోజనాలతో పాటు రూ.10 లక్షల ప్రమాద బీమా అందజేస్తారు.

# ఎలక్ట్రిక్ వాహన మార్కెట్లోకి రిలయన్స్ జియో ఎంట్రీ..

## మీడియాటెక్‌తో కలిసి సరికొత్త ఆవిష్కరణ..

**దిగ్గజ వ్యాపార వేత్త ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలోకి అడుగుపెట్టింది. ప్రముఖ సెమీ కండెక్టర్ల తయారీ కంపెనీ మీడియా టెక్‌తో కలిసి ముందుకుసాగుతోంది.**

రిలయన్స్ గ్రూప్‌లోని రిలయన్స్ ప్లాట్ ఫామ్స్ అనుబంధ సంస్థ జియో థింగ్స్, మీడియా టెక్ సంయుక్తంగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు సంబంధించిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్లాట్ ఫాంను ఆవిష్కరించాయి. దీనికి సంబంధించిన వివరాలను జియోథింగ్స్, మీడియాటెక్ సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపాయి. ఇది టూ వీలర్ల కోసం డిజైన్ చేసిన మేడ్ ఇన్ ఇండియా స్మార్ట్ డిజిటల్ క్లస్టర్, స్మార్ట్ మాడ్యూల్. దీని సాయంతో ఎలక్ట్రిక్ టూ వీలర్ ల్యాండ్ స్కేప్ లో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు ఆ కంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. ఇది ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ బేస్డ్ ఆపరేటింగ్ సిస్టం. దీని సాయంతో రియల్ టైం డేటా అనలిటిక్స్, స్మార్ట్ బ్యాటరీ మేనేజ్మెంట్, జియో వాయిస్ అసిస్టెంట్, జియో సావన్ వంటి యాప్ ఆధారిత సర్వీసులను వినియోగించుకునేందుకు యాక్సెస్ లభిస్తుంది.




**జియో ఆటోమోటిక్ యాప్ సూట్..**

జియో థింగ్స్, మీడియాటెక్ సెమీ కండక్టర్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ డిజిటల్ క్లస్టర్ వాహనదారులకు చాలా ప్రయోజకరంగా ఉంటుంది. వాహనంలోని కంట్రోలర్లతో ఈ డిజిటల్ కన్సోల్ నిరంతరాయ అనుసంధానాన్ని అందిస్తుంది. ఐఓటీ ఎనేబుల్డ్ చార్జింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్మార్ట్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ ను ఇది అందిస్తుంది. అంతేకాక ఈ డిజిటల్ కన్సోల్ లో ఆటోమోటివ్ యాప్ సూట్ కూడా ఉంటుంది. ఈ సూట్ లో జియో వాయిస్ అసిస్టెంట్, జియో సావన్, జియో పేజెస్, జియో ఎక్స్ ప్లోరర్ వంటివి రైడర్లకు వినూత్న రైడింగ్ అనుభవాన్ని అందిస్తాయి.

**స్మార్ట్ డ్యాష్ బోర్డులు..**

ఈ సందర్భంగా మీడియా టెక్ కంపెనీ ఇంటెలిజెంట్ డివైజెస్ బిజినెస్ గ్రూప్ కార్పొరేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ జెర్రీ యు మాట్లాడుతూ జియోథింగ్స్ తో మీడియా టెక్ కలిసి పనిచేయడం వల్ల ఐఓటీ, ఆటోమోటివ్ రెండింటిలోనూ వినూత్నమైన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడిందన్నారు. తమన విజన్ లో టూ వీలర్ స్మార్ట్ డ్యాష్ బోర్డులు ఉన్నాయని అన్నారు. మీడియా టక్ కంపెనీ ఐఓటీ బిజినెస్ యూనిట్ జనర్ మేనేజర్ సీకే వాంగ్ మాట్లాడుతూ అంతర్జాతీయ టూ వీలర్ మార్కెట్లో నిత్యం మారుతున్న అవసరాలకు అనుగుణంగా మీడియా టెక్, జియో థింగ్స్ కలయిక పనిచేస్తుందన్నారు. తర్వాతి జనరేషన్ స్మార్ట్ క్లస్టర్లను అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# మీ సేవ కేంద్రాల్లో నిలువు దోపిడీ

- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.సురేష్ మౌర్య



**మంథని జూలై 27 (నినాదం న్యూస్) :** మంథని పట్టణ కేంద్రం లో ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ-సేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా తమకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకునేందుకు మీ-సేవ కేంద్రాలు ఏర్పాటు చేశారు .ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండాల్సిన మీ-సేవ కేంద్రాలు అక్రమ వసూళ్లకు వేదికగా మారాయి. ప్రభుత్వ కార్యాలయంలో అవినీతిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాలు మరింత అవినీతికి అడ్డగా మారాయి . ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరలను మీ-సేవ కేంద్ర నిర్వాహకులు వసూలు చేస్తూ ప్రజల జేబులు లూటీ చేస్తున్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత సర్టిఫికెట్లకు సంబంధించిన రసీదు ఇవ్వాల్సి ఉండగా అది ఇవ్వకుండా వారం సమయం పడుతుందని చెప్పడం గమనార్హం. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరలకు బహిరంగంగానే ఎలాంటి జంకు లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల. ధ్రువీకరణపత్రం,ఈడబ్ల్యూఎస్, ఓబీసీ తదితర ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. కానీ మీ-సేవ కేంద్రలలో ఈ సర్టిఫికెట్లకు ఒక్కోదానికి బహిరంగంగానే రూ.100 నుంచి రూ.150 దాకా వసూలు చేస్తున్నారు. ఇదే కాకుండా ఈసీ, బర్త్, డెత్ సర్టిఫికెట్, మ్యుటేషన్, రైతుల పొలాలకు సంబంధించిన పలు రకాల సర్వీసులకు అసలు ధర కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లు అన్నిబహిరంగం గానే జరుగుతున్నాఅధికారులకు మాత్రం కనిపించడం లేదు . అధికారులు మాముళ్లు దండుకుంటూ మీ-సేవా కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు . తహసీల్దార్ కార్యాలయం కు కూత వేటు దూరంలో ఉన్న కేంద్రాలను పట్టించుకోకుండా నిర్వాహకులకు ఊతం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మీ -సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా సర్వీసులకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉంది అయితే స్పష్టమైన సమాచారంతో ధరల పట్టికను ఏర్పాటు చేయటం లేదు. అధికారులు స్పందించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న మీ-సేవా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి

**-మంథని సీఐ రాజు గౌడ్**



**మంథని జూలై 27( నినాదం న్యూస్):** యువత సన్మార్గంలో నడవాలని మంథని సీఐ రాజు గౌడ్ అన్నారు. మంథని సిఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వద్దు అని ఎవరైనా మైనర్ లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూప్ లలో రెచ్చ గొట్టే విదంగా పోస్ట్ లు పెట్టవద్దు అని ఎవరైనా ఆలా చేస్తే అడ్మిన్ లపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా నంబర్ ప్లేట్ లు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు విధిస్తామని హేచ్చరించారు. ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదంటే 100 డయల్ చేయాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు మోసగాళ్ల ఫోన్ కాల్స్ మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి




**మంథని టౌన్ జూలై 27 (నినాదం న్యూస్) :** సామాజిక సేవలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న విద్యార్థి యువత అధ్యక్షుడు కొండెల మారుతికి చేసే స్వర్ణోత్సవ ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహణ కమిటీ సభ్యులు చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, రామడుగు మారుతిలు కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా క్షేత్రంలో 2600 సామాజిక సేవా కార్యక్రమాలు చేసి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సామాజిక సేవా తత్పరుడు కొండేల మారుతి అని వారన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 3న మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో జరిగే స్వర్ణోత్సవ ఆత్మీయ సన్మాన కార్యక్రమంపోస్టర్నువారుఆవిష్కరించారు .ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా నాయకులు,ప్రజలు,అభిమానులు పెద్దసంఖ్యలోపాల్గొనివిజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణకమిటీ సభ్యులు బోగోజు శ్రీనివాస్, యండి షరీపోద్దిన్, తాటి బుచ్చయ్య గౌడ్, గాయకుడు సర్వ చిన్నబాబు పాల్గొన్నారు.

## టార్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్లు అందజేత



**మంథని జూలై 27 (నినాదం న్యూస్) :** మంథని మున్సిపల్ పరిధిలో వర్షాల కారణంగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్ల వారికీ, ఇంటిలోకి నీరు చేరి ఇబ్బంది పడే వారికి శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో జిల్లా ఛైర్మెన్ కావేటి రాజగోపాల్ ఆదేశాల మేరకు టార్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్లను కుంట సమ్మక్క,సందీప, సుధాకర్, లచయ్య, సుగుణ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తూము రవీందర్ పటేల్, లయన్ క్లబ్ అధ్యక్షులు మెడగోని వెంకటేష్, సభ్యులు పోతరవేని క్రాంతి కుమార్, రాపర్తి అఖిల్, బిట్టు, సబ్బని సమ్మయ్య పాల్గొన్నారు.

## అంతర్గాం తాసిల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సురేష్, శ్రీకాంత్.



**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** అంతర్గాం మండల్ తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉయ్యాలా రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసే సన్మానించిన అంతర్గాం మీసేవ అధ్యక్షుడు పెద్దపల్లి జిల్లా ట్రెజరి శానగొండ సురేష్, చల్ల శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అంతర్గాం మండలంలో రెవెన్యూ పరంగా ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలి

**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్):** మాదిగ ఉపకులాల ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సి కమ్యూనిటీ హాలు ఆవరణలో చలో ఢిల్లీ దండోరా గోడప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు చిలుక రాజనర్సు మాట్లాడుతు గత 30సంవత్సరాలుగా మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నా కొన్ని రాజకీయ పార్టీలు తమను ఉపయోగించుకుంటు మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మీ న్యాయమైన కోరికలు మేము గుర్తించామని మోసపూరిత మాటలు చెబుతు తమ ఓట్లు దండుకుంటు అధికారం చేజిక్కించుకుంటున్నారని అన్నారు. 2014 కు ముందు తాము అధికారంలో లేమని,తాము అధికారంలోకి రాగానే వందరోజుల్లో వర్గీకరణ అంశాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు బిజెపి నేతలైన వెంకయ్య నాయుడు,నరేంద్ర మోడీ లు ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలుపరుస్తామని హామీలు ఇచ్చి తమను ఇంకా ఓటు బ్యాంకుగానె చూస్తున్నారు తప్ప తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా వారు పని చేయడం లేదని అన్నారు.

## మమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజల కోసం ఎల్లవేళలా తోడుంటాం

- మక్కాన్సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్
- పాలకుర్తి లో మక్కాన్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజల కోసం ఎల్లవేళలా తోడుంటామని మనాలి ఠాగూర్ అన్నారు..ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనే రాజ్ ఠాకూర్ గట్టి సంకల్పంతో, ప్రజలలో ప్రివేంటివ్ కేర్ మీద అవగాహన కల్పించాలని, వ్యాధుల బారిన పడక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలనే లక్ష్యంతో మెడికల్ క్యాంపు లు ప్రారంభించామని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో ప్రజలు బయటికి వెళ్లే పరిస్థితి లెనందున ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు ప్రజలు కూడా అనేక వ్యాధులతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, రామగుండం నియోజకవర్గం లో వైద్య శిబిరాన్ని పలు ఏరియాల్లో, ఏర్పాటు చేసుకుంటూ మండలంలోని ప్రతి గ్రామ గ్రామా న కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కూడా మా దృష్టికి తీసుకురావాలని ప్రజల క్షేమం కొరకు, ప్రజల మేలుకొరకు ఆలోచన చేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అని మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ అన్నారు. అలాగే డాక్టర్లకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అయ్యప్ప ధర్మ ప్రచార సభలో పాల్గొన్న అయ్యప్ప సేవకులు




**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశానికి నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్ప దాస్ పాల్గొన్నారు. ప్రతి ఒక్క అయ్యప్ప దీక్ష పరులు తమదైన శైలిలో సేవలందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఇలానే మరిన్ని సేవాలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏ బి ఏ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోదావరిఖని అయ్యప్ప దీక్ష గురుస్వామి చల్లా రవిందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అయ్యప్ప దీక్షా పరులు ఏ బి ఏ పి ఆధ్వర్యంలో అన్నదానాలు, సేవలు చేయడం భగవంతుని కృప మాత్రమే అన్నారు. శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోని మెల్ శాంతి స్వాములు ఏ బి ఎపి కి అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. అలాగే ఎబి ఎపి నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ శ్రేణులతో పాటు గోదావరిఖనికి చెందిన చల్లా రవిందర్ రెడ్డి, తుమ్మ సురేష్ కుమార్, వడ్డేపల్లి దినేష్ కుమార్, పర్స రామస్వామి, జనగామ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి

- ఎల్లంపల్లి పొచమ్మ బోనాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుల సంధ్యారాణి



**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో పొచమ్మ బోనాల కార్యక్రమంలో బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హజరై కార్యక్రమంలో పాల్గోన్నారు. గ్రామస్తులంతా పొచమ్మ బోనాలని ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్ల మధ్య ముందుకు సాగారు. అమ్మవారికి బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి బోనం సమర్పించి మొక్కు తీర్చికోవడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఊరంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఈ సంధర్భంగా అమ్మవారిని కోరుకున్నారు. ..అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన కందుల సంధ్యారాణి పోచం దంపతులకు, కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. .ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల అధ్యక్షులు బాణాల స్వామి,శాఖపురం కుమార్,మేడారం నర్సయ్య,గుమ్ముల వెంకట నర్సయ్య,నవీన్,కొప్పుల శ్రీనివాస్,వేనుమాల రాంబాబు,సుధాకర్,శేఖర్,రాజు,గుమ్ముల శేఖర్,లక్ష్మన్ మరియు గ్రామస్తులు పాల్గోన్నారు..

## ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటుబుక్కుల పంపిణీ



**గోదావరిఖని జూలై 27 (నినాదం న్యూస్):** రామగుండం పట్టణంలోని తబిత ఆశ్రమంలో ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ నిస్వార్థపూరితంగా అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని, తను నమ్మిన సిద్ధాంతం లో నడుస్తూ నేటి బాలలే రేపటి భావి భారత దిశా నిర్దేశకులని, పిల్లలు కలమశం లేని మనసుతో ఉండే దేవుళ్ళని అలాంటి పిల్లల మేధో శక్తికి ఉపయోగపడే విధంగా నా వంతుగా ఎంతో కొంత సహాయ సహకారాలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇందు లో భాగంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు, ఇతరత్రా విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే వస్తు సామాగ్రి పంపిని లో రామగుండం తబిత ఆశ్రమంలోని పిల్లలకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల గోపాల్ యాదవ్, గజ్జల నాగరాజు, జూల రవికుమార్, ఎండి గౌస్ బాబా, ఈదునూరి వెంకట్, ఎండి లడ్డు బాయ్, చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ సబ్ రిజిస్టర్ నియమించని రిజిస్ట్రేషన్ శాఖఅధికారులు



**మంచిర్యాల టౌన్ జులై 27 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణంలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లక్షట్ పేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి డిప్యూటేషన్ పై వచ్చిన సబ్ రిజిస్టర్ బాలకిషన్ మళ్లీ లాంగ్ లీవ్ పై వెళ్లి దాదాపుగా 20 రోజులు కావస్తుంది. చేసేదేం లేక ఇన్చార్జి సబ్ రిజిస్టర్‌గా అశోక్ విధులు నిర్వహిస్తున్నారు. 2019 సంవత్సరం నుండి దాదాపుగా వేరే ప్రాంతం నుండి సబ్ రిజిస్టర్ రావడం డిప్యూటేషన్ పై వచ్చి సంవత్సరం కాలం గడవక ముందే ఒత్తిడి తట్టుకోలేక లాంగ్ లీవ్ పెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా దాదాపు పదుల సంఖ్యలో సబ్ రిజిస్టర్ డిప్యూటేషన్ పై వచ్చి లాంగ్ లీవ్ పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒకరోజు దాదాపుగా కార్యాలయంలో 50నుండి60 డాకుమెంట్స్ రిజిస్ట్రేషన్ జరిగే అవకాశం ఉంటుంది. కానీ కార్యాలయంలో రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేక 2 లేక 3 డాకుమెంట్స్ రిజిస్ట్రేషన్ వరకు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతు న్నాయి. దీనివలన సబ్ రిజిస్టర్ కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయం గండి పడుతుంది. మంచిర్యాల ప్రాంతం 2016లో జిల్లాగా మారిన నాటినుండి భూముల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. కొంతమంది అక్రమ దారులు వక్రమార్గాలలో డిప్యూటేషన్ పై వచ్చిన అధికారులను డబ్బు ఆశ చూపించి అక్రమార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న కథనాలు ఉన్నాయి. కొంతమంది నిజాయితీగల అధికారులు డబ్బుకు లొంగక అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయమని కరాకం డిగా చెప్పిన అధికారులు సైతం ఉన్నారు. కానీ కొంతమంది ప్రజాప్రతినిధుల ఒత్తిడి వలన అధికారులు లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయేవారు. ఇలా దాదాపుగా సంవత్సరాల పొడవునా డిప్యూటేషన్ పై అధికారులను నియమించడం వలన ప్రభుత్వం ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నత అధికారులు నిద్ర మేల్కొని రెగ్యులర్ సబ్ రిజిస్టర్‌ని నియమించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్ర!

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి**




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27 (నినాదం న్యూస్ ):** తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే నేరుగా కేటాయించాలనీ, వేలం పాటను ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ శనివారం రోజున ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 29ఉదయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం యాత్రను ప్రారంభిస్తారని అన్నారు. వచ్చేనెల ఐదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు ఈ బస్సుయాత్ర కొనసాగుతుందనీ, కొత్తగూడెంలో ముగింపు సభ ఉంటుందని వివరించారు. ఈ యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యస్.వీరయ్య గారు నాయకత్వం వహిస్తారనీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి ఆశయ్య సభ్యులుగా ఉంటారని చెప్పారు. సిపిఎం కుమురం జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా బండారు రవి కుమార్ గారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాట నిర్వహిస్తున్నదని చెప్పారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారని అన్నారు. బొగ్గు గనుల తవ్వకాల కోసమే సింగరేణి సంస్థ ఏర్పడిందని గుర్తు చేశారు. చౌకగా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గును ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరులను సమకూరుస్తున్నదని వివరించారు. సింగరేణి సంస్థను నీరుగార్చి, దాన్ని దెబ్బతీసేలా బొగ్గుబ్లాకులను వేలంపాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి నిర్వీర్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గుబ్లాకులను ప్రయివేటువారికి అప్పగించారని చెప్పారు. కార్మికులు, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నామని వివరించారు.

## సింగరేణి ప్రయివేటీకరణ దిశగా ప్రభుత్వాల నిర్ణయాలు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27 (నినాదం న్యూస్):** తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉండడం వల్ల సింగరేణిని కాపాడుకోవడం సులభమని అందరూ భావిస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నారని చెప్పారు. వారంతా ప్రజల ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. మోడీని మోయడానికే ఉన్నారు తప్ప ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడ్డం లేదన్నారు. సింగరేణిని ప్రయివేటీకరించబోమంటూ కిషన్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. కేంద్రం 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం వాటా ఉందన్నారు. కానీ సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించకుండా ప్రయివేటు వారికి అప్పగించేందుకు వేలంపాటను నిర్వహిస్తున్నారని వివరించారు. దాని వల్ల సింగరేణి నష్టలబాట పడుతుందనీ, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా అలాగే ఉన్నా సింగరేణి సంస్థ మూతపడుతుందని వివరించారు. ఆ సంస్థ నడవాలంటే ప్రయివేటు సంస్థలకు అప్పగించాలంటూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. సింగరేణి ప్రయివేటుపరం అవుతుందనీ, కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలు, కార్మికులు కన్నెర్రజేసి సింగరేణిని కాపాడుకోవాలని కోరారు. శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికే కేటాయించాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తిక్, ముంజ%శీ% ఆనంద్ కుమార్, జె రాజేందర్, నాయకులు మాల శ్రీ, టికానంద్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు కూలిన పాత మున్సిపల్ కార్యాలయ భవనం



**బెల్లంపల్లి జులై 27 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లం పల్లి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ భవనం గత 10రోజు లుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కార్యాలయంలోని సగం భవనం కూలిపోయింది. భవనం పరిసరాల్లో మున్సిపాలిటీకి సంబంధించిన పలు యంత్రాలు, ఇతర వస్తువులను మున్సిపల్ అధికారులు భద్రపరుస్తారు. అధికారులు వెంటనే కూలిపోయిన గోడలను తొలగించి కార్యాలయంలో ఉన్న పరికరాలను,వస్తువులను వేరే చోటుకు తరలించి మున్సిపల్ ఆస్తులను సంరక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ పాత కార్యాలయం సింగరేణి సంస్థకు చెందిన భవనం కాగా,ఆ భవనం నిర్మించి సుమారు 60సంవత్సరాలు దాటాయని స్థానిక సింగరేణి కార్మికులు చర్చించుకుంటున్నారు.

## అంగవైకల్యుడికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి



**చింతపల్లి, జూలై 27(నినాదం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన అంగవైకల్యం పొందిన ఒక యువకునికి సహాయం చేయాలని కోరుతూ మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ శనివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిప త్రం అందజేశారు.మండల కేంద్రానికి చెందిన కడారి దశరథ మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి కింద పడడం జరిగిందని, అప్పటి నుంచి కర్ర సహా యంతోనే నడవ గలడని, సదరం సర్టిఫికెట్ జారీ చేసే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పూర్తి అంగవైకల్యం ఉన్న ప్పటికీ సర్టిఫికెట్ ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చా రు. దాంతో కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సోమవా రం సంబంధించిన పత్రాలను తీసుకుని రావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూతు అధ్యక్షులు మోరా వెంకట రమణ, జక్కుల రమేష్,గజ్జె అభినవ్ గౌడ్, గంట జగదీష్ యాదవ్, చక్కని సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలి.

**ఎస్‌ఎల్‌బిసి సొరంగం పూర్తికి, మూసీ ఆధునీకరణకు తగిన నిధులు కేటాయించాలి.**

**సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం ప్రతినిధిబృందం**



**మిర్యాలగూడ, జూలై 27(నినాదం న్యూస్):** పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం చేసిక్షామ, ఫ్లోరిన్ ఫీడిత ప్రాంతాల్కైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల పరిధిలోని సుమారు 3.61 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు జిఓ 107 గత 11 జూన్ 2015న విడుదల చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, యస్. వీరయ్య, జి.నాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలతో కూడిన బృందం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని శాసనసభ ప్రాంగణంలో అందచేశారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడ్ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3.41 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరికరించారని, దాని కింద కొన్ని నిధులు మంజూరు చేసి సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టిరాంపల్లి రిజర్వాయర్లు పూర్తి చేయాలని కోరారు.

# కేంద్రాన్ని బదనాం చేసేందుకే తీర్మానం

- అరు గ్యారంటీల అమలు చేయలేక కేంద్రంపై దుష్ప్రచారం
- రాష్ట్ర బడ్జెట్‌లో లక్షా 9 వేల కోట్ల నిధులు కేంద్రం నుండి వచ్చినవి
- అవకాశమొస్తే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం ఖాయం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జులై 27(నినాదం న్యూస్ ):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళా, యువ, రైతు సంక్షేమ బడ్జెట్ అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 2 లక్షల కోట్ల రూపాయలు రెండేళ్లలో కోటిమంది రైతులను సేంద్రీయ సాగుకు మళ్లించాలనే లక్ష్యం.యూత్ ఎంప్లాయిమెంట్ స్కిల్ డెవలప్ మెంట్ 1 లక్షా 48 వేల కోట్ల రూపాయలు మహిళల అభివృద్ధి 3 లక్షల కోట్ల రూపాయలు. గ్రామీణాభివృద్ధి 2 లక్షల 66 వేల కోట్ల రూపాయలు గ్రామాల్లో 2 కోట్ల ఇండ్లు 25 వేల ఆవాస ప్రాంతాలకు సడక్ యోజన రోడ్లు,అర్బన్ ప్రాంతాల్లో కోటి ఇండ్ల నిర్మాణం కోటి ఇండ్లకు సౌర విద్యుత్ సదుపాయం మౌలిక సదుపాయాలు లక్ష కోట్ల రూపాయలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఇన్నో వేషన్, రీసెర్చ్ కోసం లక్ష కోట్ల నిధి కోటి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇచ్చి 20 లక్షలు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారంటూ చేసిన అసెంబ్లీ తీర్మానంపై కేంద్రాన్ని బదనాం చేసేందుకే అసెంబ్లీ తీర్మానం.రాష్ట్ర బడ్జెట్ లో లక్షా 9 వేల కోట్ల నిధులు కేంద్రం నుండి వచ్చేవే మరి తెలంగాణకు పైసా ఇవ్వలేదని సిగ్గు లేకుండా ఎట్లా తీర్మానం చేస్తారు.6 గ్యారంటీల అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తూ తీర్మానం డ్రామాలాడారు. కేంద్రంపై కొందరు మంత్రులు, నేతలు స్థాయి మరిచి నీచమైన ఆరోపణలు చేయడం సిగ్గు చేటు మందికి శిక్షణ.ఇస్తాం.కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారంటూ చేసిన అసెంబ్లీ తీర్మానంపై కేంద్రాన్ని బదనాం చేసేందుకే అసెంబ్లీ తీర్మానం. రాష్ట్ర బడ్జెట్ లో లక్షా 9 వేల కోట్ల నిధులు కేంద్రం నుండి వచ్చేవే మరి తెలంగాణకు పైసా ఇవ్వలేదని సిగ్గు లేకుండా ఎట్లా తీర్మానం చేస్తారు. 6 గ్యారంటీల అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే కేంద్రంపై దుష్ప్ర చారం చేస్తూ తీర్మానం డ్రామాలాడారు.గత ప్రభుత్వ మోసాలు, అవినీతి బయటకు రాకుండా ఉండేందుకు కాంగ్రెస్ తో కలిసి బీఆర్ఎస్ డ్రామాలాడుతున్నరు బండి సంజయ్ సంచలన ఆరోపణలు బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరదీసింది. దీనివల్ల రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతోంది అన్నారు.ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందే అసెంబ్లీ బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు గాడిద గుడ్డేకేసీఆర్ బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద నాం చేసే కుట్ర కేసీఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు తప్పదు నీతి అయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గం.కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడస్తున్నట్లుంది సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాల బలోపేతం లక్ష్యంగా నీతి అయోగ్ సమావేశం.ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదు పచ్చి అబద్దాలతో కేంద్రాన్ని బదనాం చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన సీఎంకు ముఖం లేకనే నీతి అయోగ్ సమావేశానికి డుమ్మా కొట్టారు. రెండు పార్టీలు కలిసే బీజేపీకి వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా అవకాశమొస్తే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం ఖాయం.లోలోపల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆలింగనం చేసుకుంటు న్నారు.బయటకొచ్చి తిట్టుకుంటున్నారు.బీఆర్ఎస్ నేతల వార్నింగులను జనం అసలు పట్టించుకోవడమే లేదు కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతు న్నాయి. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు హీరోల్లా కొట్లాడు తుంటే తట్టుకోలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై మూసి రివర్ ఫ్రంట్ నిధులడిగిన రాష్ట్ర ప్రభుత్వం. బడ్జెట్ లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదు. కాళేశ్వరం ఆలయ సంప్రదా యాలు పాటిం చకుండా బీఆర్ఎస్ నేతలు గర్భగుడిలోకి వెళ్లడం దుర్మా ర్గం కేటీఆర్ నాస్తికుడు హిందూ సనాతన ధర్మాన్ని అవ మానించేలా వ్యవహరిస్తున్నడు దేవుడిని అవమానించడం తప్ప బీఆర్ఎస్ నేతలు సాధించిం దేమిటి బీఆర్ఎస్ నేతలు తక్షణమే తెలంగాణ ప్రజలకు, భక్తులకు క్షమాపణ చెప్పాల్సిందన్నారు. ఈ విలేకరుల సమావేశం లో రాణి రుద్రమ, మాజీ ఏంఎల్ఏ బోడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, బి ప్రవీణ్ రావు, దుబాల శ్రీనివాస్, కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయింపు పట్ల హర్షం



**అల్వాల్, జూలై 27 (నినాదం న్యూస్)** ఇటీవల ఆర్థికశాఖ మంత్రి శ్రీ బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో హైదారాబాద్ నగరాభివృద్ధి కోసం సుమారు 10వేల కోట్లు కేటాయించడం సంతోషక రం. ముఖ్యంగా జిహెచ్ఎంసి కోసం రూ 3065 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి కృత్జతలు. మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ అన్నారు. నగరంలో అతి ముఖ్యమైన మంచినీరు డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం జలమండలికి 3385 కోట్లను కేటాయించడం ద్వారా జిహెచ్ఎంసి పరిధిలో సమస్యలు తగ్గుతాయి అన్నారు. దిన దిన పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం సంతోషకరం. మెట్రో విస్తరణ మూసి అభివృద్ధి ప్రణాళిక ఔటర్ రింగ్ రోడ్డు దాకా అభివృద్ధి కోసం హైడ్రా ఏర్పాటు చేయడం హైదరాబాద్ నగరాభి వృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని కార్పొరేటర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బడ్జెట్లో భారీగా నిధులు ఇస్తున్నట్లు చూపించిన వాస్తవానికి జిహెచ్ ఎంసికి మొత్తం నిధులు అందుబాటులోకి రాకపో యేవి ప్రస్తుత ప్రభుత్వం హయాంలో బడ్జెట్లో కేటా యించిన నిధులన్నీ అందుబాటులో తీసుకొస్తామని ఇటీవల ముఖ్యమంత్రి సైతం హామీ విచారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదారాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి సాధిస్తుంది అని కార్పొరేటర్ అన్నారు హైదరాబాద్ అభివృద్ధికోసం నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి ధన్యవాదములనీ కార్పొరేట్ అన్నారు.కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





నినాదం సినిమా



## అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం

వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.





## యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రి

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

## బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల




మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు.

## అక్టోబర్ 4న జపాన్‌లో హనుమాన్ విడుదల



తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను–మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741